

పూజలు చేస్తున్న మహిళ



వ్రతాలు..వాయినాలు..


- వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు
- కిటకిటలాడిన ఆలయాలు

20, లోపలి పేజీల్లో

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి


ANDHRAJYOTHY



20

పెద్దపల్లి

శనివారం ▪ 5-8-2017



కరువు ఛాయలు..

పెద్దపల్లి జిల్లా ఖిలావనపర్తిలో ఎండుతున్న వరి

ఆంధ్రజ్యోతి ఫోకస్

ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు కష్టాలు మొదలయ్యాయి. వరుణుడు కరుణించకపోవడంతో వరి పంటల సాగుపై దిగులు చెందుతున్నారు. వేలాది రూపాయల ఖర్చుతోపాటు రోజుల తరబడి శారీరక శ్రమ చేస్తున్న అన్నదాతలు చినుకు కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ధర్మారం మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మండలంలో సాధారణ వర్షపాతంలో సగం కూడా కురవలేదు. మంథని, ముత్తారం మండలాల్లో సాధారణం కంటే 30 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. సాగు విస్తీర్ణం పడిపోగా, వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో బావుల్లో క్రేన్ల సహాయంతో పూడిక తీయిస్తున్నారు. వరి నారు ముదిరి పోవడంతో సాగుపై ఆశలు వదులుకున్న రైతులు పశువులకు మేతగా ఉపయోగిస్తున్నారు. జిల్లాలోని వర్షాభావ పరిస్థితులపై ఆంధ్రజ్యోతి ఫోకస్...

- ముఖం చాటేసిన మేఘాలు..
- వర్షాలు కురవక నిండని చెరువులు, కుంటలు
- ధర్మారంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు
- మంథని, ముత్తారంలో సాధారణం కంటే 30 శాతం తక్కువ
- సగానికి మించని పంటల సాగు
- చెరువులు, కుంటల్లోకి చేరని జలాలు
- వ్యవసాయ బావుల్లో అడుగంటుతున్న నీరు
- క్రేన్ల సహాయంతో పూడిక తీయిస్తున్న రైతులు
- ఆందోళనలో అన్నదాతలు...
- ఎండిపోతున్న నారుమడులు
- ప్రశ్నార్థకంగా మారిన బోర్ల కింద సాగు
- ఆకాశం వైపు ఆశగా అన్నదాతల ఎదురుచూపులు..

- ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

మధ్య పేజీల్లో



ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కలెక్టర్ వర్సెస్ ఆర్‌టీసీ చైర్మన్



ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ

- వివాదాలకు ఆజ్యం పోసిన రామగుండం తహసీల్దార్ బదిలీ
- ఇన్‌చార్జి కలెక్టర్ అవినీతి పరుడంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ
- బదిలీ చేయాలని విజ్ఞప్తులు ● జిల్లాలో దుమారం రేపుతున్న వివాదం

- గోదావరిఖని

6లో

మత్తు పదార్థాలను తరిమికొట్టాలి

- యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలి
- ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

- పెద్దపల్లిటౌన్

3లో



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

గల్ఫ్ బాధితులకు అండగా ' గల్ఫ్ సెల్ '

● బీ రాజేశ్వర్‌రావు,
గల్ఫ్ సెల్ జిల్లా ఇన్‌ఛార్జి, రాజన్న సిరిసిల్ల



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : జిల్లాలో గల్ఫ్ బాధితులకు న్యాయం చేసేందుకు పోలీ స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల్ఫ్ సెల్‌ను ఏర్పాటు చేశామని జిల్లా గల్ఫ్‌సెల్ ఇన్‌ఛార్జి బీ రాజేశ్వర్‌రావు తెలిపారు. "జిల్లా ఏర్పడిన తర్వాత 27 గల్ఫ్ కేసులు నమోదు చేసి 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడంతో పాటు ఐదుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. గల్ఫ్ సెల్‌కు వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తున్నాం. ఇటీవల దుబా య్ నుంచి ఓ బాధితుడు ఫోన్ చేసి ఏజెంట్ వల్ల మోసపోయి కష్టాలను అనుభవిస్తున్నట్లు తెలిపితను ఉండే ప్రాంతంతో పాటు వీడియోలు ఏజెంట్ అడ్రస్ పంపించాడు. దీంతో ఏజెం ట్లను రప్పించి దుబాయ్‌లో ఉన్న బాధితునికి న్యాయం చేయా లని ఆదేశించాం. జిల్లాతో పాటు గల్ఫ్‌లో ఏజెంట్ల చేతులో మోసపోయి కష్టాలుఅనుభవిస్తున్నవారు 9440795887కు ఫోన్ చేయడంతో పాటు వాట్సాప్‌కు మెస్సేజ్‌లు పంపిస్తే న్యాయం చేస్తాం" అని రాజేశ్వర్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : మోసాలపైఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

అధికారి : రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల్ఫ్ మోసాలను గుర్తించి, ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారి వివరాలు సేకరించి, ఏజెంట్ల వారీగా కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 27 గల్ఫ్ కేసులు నమోదు చేయడంతో పాటు 77 మంది గల్ఫ్ ఏజెంట్లను బైండోవర్ చేయడమే కాకుండా నకిలీ వీసాలు తయారు చేస్తున్న ఐదుగురిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేశాం.

ఆంధ్రజ్యోతి : బాధితులకు ఏవిధంగా న్యాయం జరుగుతోంది..?

అధికారి : గల్ఫ్ కేసులను గుర్తించిన ఎస్పీ విశ్వజిత్ కంపాటి గల్ఫ్ బాధితులకు న్యాయంచేయాలని ఆదేశాలతో సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో గల్ఫ్ సెల్ ఏర్పాటు చేశాం. ఈ జిల్లాతో పాటు గల్ఫ్‌కు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోయిన వారికి కూడా న్యాయం చేస్తుంది. ఇటీవల దుబాయ్ దేశానికి వెళ్లి ఏజెంట్ చేతిలో మోసపోయి పనులు లేక అవస్థలు పడుతున్న ఓ వ్యక్తి గల్ఫ్ సెల్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు వాట్సాప్ వీడియోలు, ఏజెంట్ అడ్రస్ పంపించడంతో ఏజెంట్‌ను రప్పించి కౌన్సెలింగ్ చేశాం. దుబాయ్‌లోని బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి : ఎటువంటి సేవలు అందిస్తున్నారు...?

అధికారి : జీవనోపాధి కోసం లక్షల రూపాయలు ఏజెంట్లకు ఇచ్చి మోసపోయిన బాధితులు పోలీస్ స్టేషన్‌లలో గానీ గల్ఫ్ సెల్‌లో గానీ ఫిర్యాదులు చేయమంటున్నాం. గల్ఫ్ ఏజెంట్‌లను రప్పించి వారు అందించే వీసాలపై ఎంక్వైరీ చేయడంతో పాటు గల్ఫ్‌లో ఉన్న కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి పంపిన వీసా ఒరిజినలా, నకిలీదా అని గుర్తిస్తున్నాం. ఇప్పటి వరకు 30 మంది బాధితులు గల్ఫ్ వెళ్లేందుకు ఏజెంట్లను సంప్రదించడంతో పాటు వారు ఇచ్చిన వీసాలను మాకు ఇవ్వడంతో పరిశీలించాం. అందులో నకిలీ వీసాలను గుర్తించి ఏజెంట్లపై కేసులు కూడా నమోదు చేశాం.

దీపం సిలిండర్లు ఇలా పొందవచ్చు...



సిరిసిల్ల రూరల్ : ఇంటింటా గ్యాస్ పొయ్యి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'దీపం' పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో కనెక్షన్లను ఇకనుంచి లబ్ధిదారులు సులభంగా పొందవచ్చు. దీపం పథకం కింద లబ్ధిదారుల ఎంపిక గతంతో కష్టంగా ఉండేది. ఇప్పుడు ప్రభుత్వం నిబంధనలను సడలించడంతో సులభంగా మారిపోయింది. గతంలో గ్రామాల్లో గ్రామసభలు పెట్టి మండల పరిషత్ అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేసేవారు. ఈ ఎంపికలో అవకతవకలు జరగడాన్ని గుర్తించిన ప్రభుత్వం లబ్ధిదారులు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా దీపం పథకం కోసం కొన్ని మార్పులు చేసింది. రెవెన్యూ, పౌర సరఫరాలశాఖలకు అనుసంధానం చేసింది. దీపం పథకానికి అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలు ఆధారాలతో రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలి. పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.

మీకోసం



లబ్ధిదారులు అందించాల్సినవి..

దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొందాల్సిన ప్రజలు సమీపంలో ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోగాని, మున్సిపల్ ఆఫీసులోగానీ.., గ్యాస్ ఏజెన్సీ దగ్గర కానీ దరఖాస్తులను ఉచితంగా పొందవచ్చు.. పూర్తి చేసిన దరఖాస్తులను ఆధార్‌కార్డు , రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లతో జతచేసి మండల తహశీల్దార్ కు గానీ, మున్సిపల్ కార్యాలయంలో కానీ దరఖాస్తులను అందజేయాలి. ఇలా వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు సర్వేలు చేపట్టి అర్హులకు దీపం పథకాన్ని వర్తింపచేస్తారు. ఆ తర్వాత అధికారులే ఆన్‌లైన్‌లో నమోదు చేసి మంజూరు చేసి అందిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు.



అదనంగా సిలిండర్ కావాలంటే 1400

దీపం పథకం కింద సిలిండర్ పొందిన లబ్ధిదారులు అదనంగా సిలిండర్ కావాలంటే మరో పథకంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రూ.1400 కడితే దీపం లబ్ధిదారులకు అదనంగా మరో సిలిండర్‌ను పొందవచ్చు. సింగిల్ సిలెండర్‌తో ఈ పథకం కావాలనుకునే వారు రూ.2 వేలు కడితే ఒక సిలిండర్ తో పాటు గ్యాస్ స్టవ్‌తో పాటు దాని అనుబంధ సామానును అధికారులు అందజేస్తారు.



దరఖాస్తులు చేసుకోవచ్చు

- సీ పద్మ, జిల్లా పౌరసరఫరాల అధికారి

దీపం పథకం కోసం అర్హులైన లబ్ధిదారులు రెవెన్యూ, మున్సిపల్ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు చేసుకోవాలి. సర్వే చేసి వెంటనే అర్హులు గా ప్రకటించి సిలెండర్లను అందిస్తాం. గతంలోకంటే ఈసారి సిలెండర్ల మంజూరును పెంచాం. మంజూరైన లబ్ధిదారుడు రూ.2 వేలు చెల్లిస్తే నిండు సిలెండర్‌తోపాటు సామగ్రిని అందజేస్తాం.

కొండగట్టు ఆలయ సమాచారం

కొండగట్టు శ్రీఆంజనేయస్వామి దేవస్థానంలో పూజల వివరాలు

మల్యాల:

1) ఉదయం 4 గంటలకు సుప్రభాతం
2) ఉదయం 4 గంటల నుంచి 5గంటల 30 నిమిషముల వరకు ఆరాధన
3) ఉదయం 5.30 నిమిషముల నుంచి 6 వరకు బాల బోగ నివేదన, హారతి అనుసంధానం.
4)ఉదయం 6 నుంచి సాయంత్రం 4 వరకు ధర్మదర్శనం.
5)ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్జిత సేవలు, నిత్యహారతులు, అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చన, సత్యనారాయణస్వామి వ్రతాలు.
6)మధ్యాహ్నం 12గంటల నుంచి 12గంటల 30 నిమిషముల వరకు మహానివేదన, రాజబోగం.
7) మధ్యాహ్నం 12గంటల 30 నిమిషముల నుంచి ఒంటిగంట 30 నిమిముల వరకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ.
8) మధ్యాహ్నం ఒంటి గంట 30 నిమిషముల నుంచి సాయంత్రం



4గంటల 30 నిమిషముల వరకు అష్టోత్తర శతనామార్చన, ధర్మధర్శనం.
9)సాయంత్రం 4గంటల 30 నుండి 6గంటల వరకు స్వామి వారి ఆరాధన, నివేదన అనుసందానం.
10) సాయంత్రం 6నుంచి రాత్రి 8గంటల వరకు ధర్మదర్శనం, కుంకుమార్చన.
11) రాత్రి 8గంటల 30 నిమిషములకు సామూహిక భజన, తీర్థ ప్రసాద వితరణ, కవట బందనం, ఆలయం మూసివేత.

రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీతో స్థానికులకు నష్టం

● దుమాల రాంనాథ్‌రెడ్డి, టీటీఎఫ్ సిరిసిల్ల మండల అధ్యక్షుడు

సిరిసిల్ల టౌన్ :ఉద్యోగ వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న మూడంచెల విధానానికి బదులుగా రాష్ట్ర, జిల్లాస్థాయిలో రెండంచెల విధానమే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖాధిపతుల అభిప్రాయాలు సేకరించాలి. రాష్ట్రస్థాయి పోస్టుల భర్తీ విషయంతో దీనివల్ల స్థానికులు నష్టపోయే ప్రమాదం ఉంది. జోనల్ వ్యవస్థను రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ ప్రభుత్వం మరింత లోతుగా అధ్యయనం చేయాలి. రాష్ట్రపతి ఉత్తర్వులతో ముడిపడి ఉన్న అంశం కావడంతో కేంద్రానికి డ్రాఫ్ట్‌ను పంపించే ముందు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. రాష్ట్రస్థాయి ఉద్యోగుల భర్తీకి లోకల్ రిజర్వేషన్ ఉండకపోవడంతో మొత్తం ఓపెన్ కోటాగానే పరిగణిస్తారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు జోనల్‌స్థాయిని తొలగించి ఉద్యోగులకు జిల్లా, రాష్ట్రస్థాయి కేడరీ పోస్టులుగా పునర్ వ్యవస్థీకరించే పని పెట్టుకుంది. రాష్ట్రంలో రెండే కేడర్‌లు ఉండడంతో కీలకమైన పోస్టులకు లోకల్ రిజర్వేషన్ వర్తించకుండా పోతోంది. తెలంగాణలోని నిరుద్యోగులకు అన్యాయం జరుగకుండా మార్గదర్శకాలు పొందుపరిచిన తర్వాతే జోనల్ వ్యవస్థపై తదుపరి చర్యలు తీసుకోవాలి.



ఉద్యోగి వాయిస్

'ఖని'లో వాటర్ ప్లాంట్లపై
పోలీసుల దాడులు

● నాణ్యతా ప్రమాణాలు పాటించని ప్లాంట్ల సీజ్


వివరాలు సేకరిస్తున్న పోలీసులు

కోల్‌సిటీ : గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు ఆదేశాల మేరకు శుక్రవారం గోదావరిఖనిలో పలు వాటర్‌ప్లాంట్లపై వన్‌టౌన్ ఎస్‌ఐ మహేందర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. నాణ్యత లేని వాటర్ ప్లాంట్లలో నీటి శాంపిల్స్ సేకరించారు. కొన్ని వాటర్ ప్లాంట్లు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాయి. బోరు నీటినే డైరెక్ట్‌గా ప్యాకింగ్ చేస్తూ విక్రయాలు కొనసాగిస్తున్నారు. గోదావరిఖనిలో సుమారు పది వాటర్ ప్లాంట్లు కనీస నిబంధనలు పాటించడం లేదని, శాంపిల్స్ నీటిని ఆర్‌డబ్ల్యూఎస్‌కు పంపినట్లు, వాటర్ ప్లాంట్లను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. కొంత మంది వాటర్ ప్లాంట్ యజమానులు దాడుల విషయం తెలుసుకుని ప్లాంట్‌ను మూసివేశారని తెలిపారు. ఎవరు కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే తీవ్రమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాణ్యత లేకపోవడంతో ఎంతో మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురువుతారని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బంది కలువవద్దనే ప్రధాన ఉద్దేశమన్నారు. దాడుల్లో శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్, పోలీస్ సిబ్బంది సదానందం, ఏలియా పాల్గొన్నారు.

యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలి


సమావేశానికి హాజరైన విద్యార్థులు

పెద్దపల్లి టౌన్ : యువత మంచి మార్గాన్ని ఎంచుకొని కష్టపడి చదివించిన తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సూచించారు. శుక్రవారం ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అమర్‌చంద్ కళ్యాణ మండపంలో మత్తు పదార్థలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యాతిథిగా హాజరై మాట్లాడారు. లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే గమ్యం చేరుకుంటామన్నారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. యువత తలుచుకుంటే కానిదంటూ ఉండదన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆనారోగ్యానికి గురుకావద్దన్నారు. విద్యార్థులు దేశ సంపద అని, వారు సన్మార్గంలో నడిస్తే గొప్ప గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఇప్పుడు మీరున్న వయస్సులో ఏదైన సాధించవచ్చన్నారు. మత్తు పదార్థాలు ప్రధానంగా మెదడుపై ప్రభావం చూపుతుందని, తద్వారా జ్ఞాపకశక్తి మందగిస్తుంద న్నారు. తరగతి గదుల్లో విన్న పాఠాలు అక్కడే మర్చిపోతారన్నారు. వ్యసనాలున్న కుటుంబాలు ఎన్నడు బాగుపడ్డ దాఖలాలు లేవన్నారు. మంచి ఆలోచనతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పేర్కొన్నారు. మత్తు పదార్థాల అలవాటు ఉన్న వారిని వెలువేసినట్లు చూడకుండా, మాన్పించే ప్రయత్నాలు చేయాలన్నారు. మీరుం టున్న చుట్టూ పక్క ప్రాంతాల్లో సైతం మత్తుపదార్థాలపై అవగాహన కల్పించి వ్యసనాలను తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఇది అందరు బాధ్యతగా తీసుకొని మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు పట్టణంలోని పలు కాలేజీల విద్యార్థుల కలెక్టరెట్ నుంచి అమర్ చంద్ కళ్యాణ మండపం వరకు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా వచ్చారు. కార్యక్రమంలో ఈఎస్ రవికుమార్, ఆర్డీవో అశోక్‌కుమార్, శ్రీనివాస్, ఎస్సై కర్రి జగదీష్ ఎక్సైజ్ అధికారులు శ్రీనివాస్, సుశ్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పోరాటాలకు పుట్టినిల్లు తెలంగాణ


మాట్లాడుతున్న ప్రభాకర్

పెద్దపల్లి కల్చరల్ : దేశ వ్యాప్తంగా జరుగుతున్న విప్లవ పోరాటాలకు పుట్టినిల్లు తెలంగాణ అని కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుడ్డు ప్రభాకర్, తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ బండి దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని అప్పన్నపేటలో శుక్రవారం నిర్వహించిన టీడీఎఫ్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట శ్రీనివాస్‌గౌడ్ తండ్రి చంద్రయ్య సంస్మరణ సభలో చంద్రయ్య మాట్లాడారు. కోట శ్రీనివాస్ గౌడ్ తన కుటుంబాన్ని మెప్పించి ఎలాంటి సాంప్రదాయాలకు, పిండప్రధానాలకు తలొగ్గకుండా ఒక విప్లవకారుడిగా సంస్మరణ సభను నిర్వహించి కొత్తపాదు వేశాడని కొనియాడారు.

ఈ ప్రాంతంలో భూమి, భుక్తి, ప్రజా విముక్తికోసం జరిగిన ఉద్యమాలు దేశవ్యాప్తంగా గుర్తించబడి బీజాలు నాటాయన్నారు. కొత్తఒరవడికి నాంది పలికిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదాన కుమారస్వామి, ఉపాధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, చిన్నక్క, రైతు సేవాసమితి నాయకులు రాజన్న, మూడిమడుగుల మల్లన్న, డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బద్రి, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల మల్లేశం, గుమ్మడి కొమురయ్య, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు డొంకెన రవీందర్, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆర్.మోహన్, భూ సాధన జిల్లా కన్వీనర్ గూళ్ల రాజు, రెడ్డి రాజుల రాజయ్య, కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు బాలసాని లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

'జగత్' ఆలయంలో 11 నుంచి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలోని పాండవుల గుట్టపైన ఉన్న జగత్ మహామునీశ్వర ఆలయంలో ఈ నెల 11 నుంచి 13 వరకు కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమాధిపతి బసవత్తుల రాజమౌళి ఆచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి వస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతల స్వీకరణ

పెద్దపల్లి రూరల్ : మండలంలోని బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్‌కు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలను అప్పగించారు. సర్పంచ్ కాంపెల్లి రఘు సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేస్తున్నాడు. ఈ విషయంపై గత సోమవారం ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కాగా ఆదే రోజు సాయంత్రం సర్పంచ్ తన పదవికి రాజీనామా పత్రాన్ని డీపీఓ వేము సుదర్శన్‌కు అందజేశారు. డీపీఓ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామ కార్యదర్శి సతీష్‌రెడ్డి ఉపసర్పంచ్ రాజయ్యకు ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు అప్పగించారు.

గొల్లకుర్మల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


గొర్రెలు పంపిణీ చేస్తున్న చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మారం : రాష్ట్రంలోని గొల్లకుర్మల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పైడిచింతలపల్లిలో యాదవులకు మంజూరైన గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దశల వారీగా అర్హులందరికీ ప్రణాళికబద్ధంగా గొర్రెలను పంపిణీ చేయనుందన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశ్యంతో అన్ని కుల వృత్తులకు ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. పోరాటాలు చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో కేసీఆర్ ఆహర్నిషలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గొర్రెలు కొనుగోలు చేయడానికి తమిళనాడు రాష్ట్రంలోని సెలాం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే చాలా ఇబ్బంది అవుతుందని ఆంధ్రా-తెలంగాణ సరిహద్దులో కొనుగోలు చేసేలా చూడాలని యాదవులు చీఫ్‌విప్‌కు విన్నవించారు. స్పందించిన కొప్పుల ఈశ్వర్ దూర ప్రాంతాల నుంచి కాకుండ దగ్గర ప్రాంతాల్లో గొర్రెలను కొనుగోలు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లీశ్వరీ, పశువైద్యాధికారి జి.రఘుపతిరెడ్డి, సర్పంచ్ బద్దం సంతోష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త నర్సింహం, కొత్తూర్ ఎంపీటీసీ తాళ్లపల్లి లింగయ్యగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కట్ట స్వామి, వేల్పుల నాగరాజు, మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేగంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు..

కాళేశ్వరం ఎత్తిపోతల పనులు వేగవంతంగా సాగుతున్నాయని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకం నిర్మాణమైతే రాష్ట్రంలో ని సగం ప్రాంతాల భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

ఆంధ్రజ్యోతి
రామగుండం
4
శనివారం 5 ఆగస్టు 2017
రామగుండం | పాలకుర్తి | అంతర్గాం | యైటింక్లయిన్‌కాలనీ

హనుమాన్ దేవాలయంలో భూమిపూజ

యైటింక్లయిన్‌కాలనీ: హనుమాన్ దేవాయంలోని నాగదేవత పడగ పునః ప్రతిష్టాపనకు శుక్రవారం దేవాలయ ఆవరణలో ఆలయకమిటీ భూమిపూజ నిర్వహించింది. ప్రస్తుత నాగదేవత విగ్రహం, పడగస్థానంలో నిర్మాణం చేపట్టేందుకు అర్చకులు పూజాకార్యక్రమాలు నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బండారి రాయమల్లు, సభ్యులు పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుశీల

ఎన్టీపీసీలో క్వెస్ట్ ఫర్ ఎక్సలెన్స్


క్వెస్ట్ ఫర్ ఎక్సలోన్స్‌లో పాల్గొన్న ఎన్టీపీసీ సిబ్బంది

జ్యోతినగర్ : రామగుండం ఎన్టీపీసీలో శుక్రవారం ప్రాజెక్టుస్థాయి క్వెస్ట్ ఫర్ ఎక్సలెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చేసే పనిలో సక్సెస్, మంచి నాయకత్వ లక్షణాలు అనే అంశంపై పోటీ నిర్వహించారు. ఎన్టీపీసీ ప్రాజెక్టులోని వివిధ జట్లు పోటీలో పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన డి.సుబ్బారావు, ఎ.బిక్షపతి, ఎన్.శ్రీకాంత్‌లతో కూడిన జట్టుకు జ్యూరీ ప్రథమ బహుమతి ప్రకటించింది. ప్రథమ స్థానంలో నిలిచిన ఈ జట్టు రీజినల్ లెవెల్ క్వెస్ట్ ఫర్ ఎక్సలెన్స్‌కు ఎంపిక చేశారు.

ఎన్టీపీసీ ఆర్ఈడీగా పి.కే.మహాపాత్ర



జ్యోతినగర్ : ఎన్టీపీసీ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఆర్ఈడీదక్షిణ)గా ప్రశాంత్‌కుమార్ మహాపాత్రను నియమించారు. వెస్ట్రన్ రీజియన్(రాయ్‌పూర్) ఈడీగా పనిచేస్తున్న మహాపాత్రను ఆర్ఈడీ(హైదరాబాద్)గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు శుక్రవారం మహాపాత్ర హైదరాబాద్‌లోని ఎస్ఆర్‌ఎచ్‌క్యూ ఆఫీసులో ఆర్ఈడీగా బాధ్యతలు స్వీకరించారు. దక్షిణాదిలోని రామగుండం ఎన్టీపీసీ, ఏపీలోని సింహాద్రి ఎన్టీపీసీ, కేరళలోని కాయంకుళం ఎన్టీపీసీతో పాటు తమిళనాడులోని వెల్లూర్ జాయింట్ వెంచర్ విద్యుత్ కేంద్రాలకు సంబంధించి ముఖ్య అధికారిగా వ్యవహరిస్తారు. పి.కె.మహాపాత్ర 2015, 16-17 సంవత్సరంలో రామగుండం ఎన్టీపీసీ జీజీఎం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేశారు. 1980లో ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా ఎన్టీపీసీలో చేరిన మహాపాత్ర దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రాజెక్టులలో పని చేశారు. వింధ్యాచల్, థాల్చేర్, కవాస్, సీపత్, కెహల్గాం ప్రాజెక్టులో ముఖ్య అధికారిగా పని చేశారు. ఎన్టీపీసీలో మొదటి సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో సీపత్ ఎన్టీపీసీలో 800 మెగావాట్ల యూనిట్ మహాపాత్ర ఆధ్వర్యంలోనే పూర్తయింది.

రేపు సాంస్కృతిక, క్రీడా పోటీలు

లక్ష్మీనగర్: తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త దివంగత జయ శంకర్‌సార్ 8వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం గోదావరిఖని సంజయ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళా గ్రూపు సంఘాలకు గ్రామీణ సాంస్కృతిక క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు అభినయ కల్చరల్ ఆర్ట్స్ అధ్యక్షుడు మదారి వాసు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కబడ్డీ, ఖోఖో తదితర పోటీలతో పాటు హరితహారం నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.

చుండూరు దళిత వీరుల స్మారక సభ

లక్ష్మీనగర్: గోదావరిఖని గణేష్‌నగర్‌లోని స్నేహసాహితి గ్రంథాలయంలో ఆదివారం చుండూరు దళితవీరుల 26వ వర్ధంతి సందర్భంగా స్మారక సభ నిర్వహిస్తున్నట్టు దళిత బహుజన ఐక్యవేదిక కన్వీనర్ వెల్తూరు సదానందం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు అన్నివర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్

యైటింక్లయిన్‌కాలనీ: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం ఏబీవీపీ శ్రేణులు కాలనీలోని విద్యాసంస్థల్లో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. వివిధ పాఠశాలలో విద్యార్థులకు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ ప్రాముఖ్యతను వివరించారు. హైకోర్టు న్యాయవాది కడారి సురేష్, ఏబీవీపీ నాయకులు ఆకుల శశికుమార్, ఎండీ తాజ్, అనిల్‌లు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

- ఆలయాల్లో పూజలు చేసిన మహిళలు

కోల్‌సిటీటౌన్: గోదావరిఖనిలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక వ్రతాలు, ఇంటింటా వ్రతాలతో మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక కోదండ రామాలయం, బస్టాండ్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, అడ్డగుంటపల్లిలోని ఆంజనేయస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. కోదండ రామాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు మధుసూధనాచార్యులు, అర్చకులు శశిధరాచార్యులు, గిరిధరాచార్యులు మహిళలతో వేద మంత్రోచ్చరణల మధ్య వ్రతాలు చేయించారు. వరలక్ష్మి వ్రతాల పాశస్యం అర్చకులు తెలియజేశారు. ఇందులో భాగంగా వీహెచ్‌పీ కార్యకర్తలు రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వీహెచ్‌పీ నగర కార్యదర్శి పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, కాస సత్యనారాయణ, బండ సమ్మన్న, అరెల్లి జలేందర్, అడిగొప్పుల రాజు, మేడం సురేందర్, చెంద నాగభూష ణం, నేరెడుగొమ్మ వెంకటస్వామి, కే లింగన్న, రవీందర్, జిమ్ సమ్మన్న పాల్గొన్నారు.


కోదండ రామాలయంలోవ్రతం నిర్వహిస్తున్న మహిళలు


వాయినం ఇస్తున్న మహిళలు

ఆలయాల్లో శ్రావణ సందడి

అంతర్గాం: శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని రామగుండం అంతర్గాం మండలంలో అన్ని దేవాలయాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలను ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గృహాల్లో సైతం లక్ష్మీవ్రత పూజలు నిర్వహించి ముత్తైదువులకు వాయినాలు అందజేశారు. రామునిగుండాల కొండపై ప్రత్యేక పూజలతో పాటు వరలక్ష్మి వ్రతాలకు భారీగా మహిళలు తరలివచ్చారు.

రాష్ట్రంలో దొరలపాలన కొనసాగుతోంది

- నేరెళ్ల ఘటనలో రజకులకు రూ.5లక్షలు నష్టపరిహారం చెల్లించాలి
- రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్

కళ్యాణ్‌నగర్: రాష్ట్రంలో దొరల పాలన సాగుతున్నదని, నేరెళ్లలో రజకులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, రజకులకు రూ.5లక్షల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖనిలోఆయన మాట్లాడుతూ నేరెళ్లలో పోలీసుల దాడిలో చీకోటి శ్రీనివాస్, చెప్యాల బాలరాజు తీవ్రంగా గాయపడ్డారని, వీరు భవిష్యత్‌లో పని చేయలేని పరిస్థితి ఉందన్నారు. వారి కుటుంబానికి రూ.5లక్షల ష్టపరిహారం చెల్లించాలని, సిరిసిల్లాలో కేటీఆర్ పాలన నడుస్తుందన్నారు. సిరిసిల్ల ఎస్పీని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని, తెలంగాణ వచ్చిన తరువాత రాష్ట్రంలో అణగారిన వర్గాల బతుకులు బానిసలా మారాయని, సిరిసిల్లాలో రజకులపై జరిగిన దాడులకు నిరసనగా ఈ నెల 9న ధర్నా చేస్తామని, ఈ ధర్నాకు ఉమ్మడి జిల్లాల నుంచి భారీ ఎత్తున రజకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపెల్లి లక్ష్మణ్, వనపర్తి శంకర్, పైడిపెల్లి తిరుపతి, రమేష్, నర్సయ్య, రాపాల మల్లయ్య, పూసాలకనకయ్య, శ్రీను, రవి, శంకర్ పాల్గొన్నారు.

ఐటీ రిటర్న్ దాఖలుకు గడువు పొడిగించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఐటీ రిటర్న్ దాఖలు చేయడానికి మరింత గడువు ఇచ్చేలా చూడాలని కార్మికులు టీబీజీకేఎస్ నాయకులను కోరారు. ఓసీపీ-3 ఓల్డ్‌సైటాఫీస్ కార్మికులను శుక్రవారం కలిసి సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఈనెల చివరి వరకు గడువు ఇచ్చేలా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని నాయకులు హామీ ఇచ్చారు.

మ్యాన్‌పవర్ కొరతతో కార్మికులపై భారం పడుతుందని, వెంటనే యాజమాన్యం అవసరమైన మేర మ్యాన్‌పవర్‌ను భర్తీ చేయాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులకు రెయిన్‌కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్‌ఓ ప్లాంట్ మూతపడి 10రోజులు గడుస్తున్నదని, ప్లాంట్ మరమ్మతులు జరిగే వరకు శుద్ధమైన నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ వేజ్‌బోర్డులో 40శాతం వేతనాలు పెంచాలని, పెన్షన్ లెక్కింపులో 10నెలల సగటును ప్రాతిపదకన తీసుకోవాలని డిమాండ్ కార్మికుల్లో ఉ న్నదని టీబీజీకేఎస్ నాయకులు పేర్కొన్నారు. డివిజన్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, నాయకులు రావుల సత్యనారాయణ, పొన్నం ఐలయ్య, రమణారెడ్డి, బుద్దార్థిబాపు, లింగారెడ్డి, రాజయ్యలు ఉన్నారు.


కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

హెచ్ఎంఎస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు

- టీబీజీకేఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు పోచయ్య

గోదావరిఖని: సింగరేణి క్వార్టర్ల విషయంలో టీబీజీకేఎస్ నాయకులపై హెచ్ఎంఎస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటని ఆయూనియన్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు ఆరెల్లి పోచయ్య ఒక ప్రకటనలో మండిపడ్డారు. క్వార్టర్ల కోసం పైరవీలు చేసిన నాయకులు విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులతో కుమ్మక్కై క్వార్టర్లు అమ్ముకుంటున్నారని, డబ్బులు తీసుకుని అధికారులను మేనేజ్ చేస్తూ స్థానిక లక్ష్మీనగర్‌లోని క్వార్టర్‌ను మూడేళ్ల నుంచి ఖాళీ చేయకుండా ఆపుతున్నారని ఆరోపించారు. వికలాంగులు, అనారోగ్యానికి సంబంధించిన నకిలీ సర్టిఫికెట్లతో తమకు అనుకూలమైన వారికి క్వార్టర్లు ఇప్పించడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

పైరవీలు చేసిన హెచ్ఎంఎస్ నాయకులు పోస్టర్లు వేసి బదనాం చేయడం వారికే చెల్లిందని విమర్శించారు. క్వార్టర్ల కేటాయింపు విషయంలో ఎలాంటి విచారణకైనా సిద్ధమని సవాల్ విసిరారు.

ఇంటర్వ్యూ



ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నాం..

పి.రంగారావు , ఎంవీఐ, రామగుండం

ప్ర : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ: వాహనదారులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సఫర్ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై వాహనదారుల్లో చైతన్యం కల్గిస్తున్నాం. ప్రధాన రహదారుల్లో అవసరమైన అన్ని సైన్ బోర్డులను ఏర్పాటు చేసేలా సంబంధిత పోలీసు, ఆర్ అండ్‌బీ,లతో సమన్వయం చేస్తున్నాం. ఇటీవలే మూడు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్‌స్పాట్లు) గుర్తించి నివారణ చర్యలు తీసుకుంటున్నాం.

ప్ర : రామగుండం ఎంవీఐ నుంచి ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు ?

జ: ప్రస్తుతం రామగుండం రవాణా కార్యాలయం యూనిట్ ఆఫీసుగా అప్‌గ్రేడ్ అయినందువల్ల 90 శాతం పనులు ఇక్కడే జరుగుతాయి. డ్రైవింగ్ లైసెన్సు, (లర్నింగ్, పర్మనెంట్) వాహనాల రిజిస్ట్రేషన్, వాహనాల ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్ల బదిలీ, ఎన్‌వోసీ, లైసెన్సుల రె న్యూవల్స్ ధ్రువీకరణపత్రాలు జారీ చేస్తాం.

ప్ర : నిబంధనలు పాటించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

జ: ప్రధానంగా భారీ వహనాలకు సంబంధించి నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. తనిఖీలు నిర్వహించి ఓవర్‌లోడ్, ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేసి జరిమాన విధిస్తాం.

- జ్యోతినగర్

ఆంధ్రజ్యోతి

మంథని

4★

శనివారం 5 ఆగస్టు 2017

మంథని । ముత్తారం । కమాన్‌పూర్ । రామగిరి

రేపు ఆదివరహస్వామి జయంత్యుత్సవాలు

కమాన్‌పూర్ : కమాన్‌పూర్ మండల కేంద్రంలో స్వయంభూగా వెలిసిన శ్రీ ఆదివరహ స్వామి జయంత్యుత్సవాలు ఈ నెల 6న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో దరినేని మారుతి రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతు ఆదివరహస్వామి జయంత్యుత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో కోరారు.

చలో ఢిల్లీ విజయవంతం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కమాన్‌పూర్ : చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు కొలిపాక శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జనాభాలో 56శాతం ఉన్న బీసీలు 70 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అణగారి పోతున్నారన్నారు. ఇప్పటికైనా చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈనెల 6వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జంతర్ మంతర్ వద్ద జరిగే ఉద్యమానికి జిల్లాలోని బీసీ నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు నూనె రాజేశం, మండల నాయకులు రెడ్డి శేఖర్, యాదగిరి ఓదెలు, చంద్రమౌళి, చుంచు శ్రీనివాస్, పిట్టల తిరుపతి ఉన్నారు.

డబ్బులు వసూలు చేసిన వారిపై చర్య తీసుకోవాలి

మంథనిరూరల్: మండలంలోని గుంజపడుగులో రెండో విడుతలో మంజూరైన మరుగుదొడ్ల బిల్లులో రూ.500 చొప్పున వసూలు చేసిన ప్రజాప్రతినిధి, అధికారిపై చర్య తీసుకోవాలని ఎంపీడీవో, డీపీవోకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరుగుదొడ్ల బిల్లులు రూ.6 వేలు మంజూరు కాగా కాగితాల ఖర్చు పేరిట రూ.500 చొప్పున వసూలు చేశారని బాధితులు లక్ష్మి, యశోద, శంకరమ్మ, స్వరూపలు తెలిపారు. డబ్బులు వసూలు చేసిన తీరుపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు

కమాన్‌పూర్ : కమాన్‌పూర్ ఉమ్మడి మండలానికి 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి కోటి 55లక్షల 64వేల 670రూపాయలు మంజూరయ్యాయని ఎంపీడీవో రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం 3,80,350, గుండారం 5,75,755, కమాన్‌పూర్ 16,83,519, పేరపల్లి 3,94,756, పెంచికల్‌పేట 3,14,105, రొంపికుంట 5,29,313, జూలపల్లి 1,36,801, కన్నాల 17,59,817, రాణాపూర్3,78,378, పెద్దంపేట 5,67,47, బేగంపేట 9,87,27, జల్లారం 5,43,42, కల్వచర్ల 11,78,256, ముస్త్యాల 2,71,995, నాగెపెల్లి4,92,385, రత్నాపూర్ 25,88,100, సుందిల్ల 7,28,972, వెంకట్రావ్‌పల్లి 8,82, 604రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.

కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఏర్పాటు

మంథనిరూరల్: మండంలోని పుట్టపాక కాంగ్రెస్ గ్రామ మైనార్టీ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్దుల్‌అలీం తెలిపారు. అధ్యక్షుడిగా సాదిక్‌పాషా, ఉపాధ్యక్షులుగా ఆలం, మంజత్‌పాషా, ప్రధాన కార్యదర్శిగా తాజ్, కార్యదర్శిగా సలీంతోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఐలి శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, శంషీర్, నజర్, అజాజ్‌లు పాల్గొన్నారు.

డీజీఎం(పర్సనల్)కు వీడ్కోలు



డీజీఎంకు వీడ్కోలు సన్మానం

మంథని(రామగిరి): సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లో సేవలు అందించిన డీజీఎం(పర్సనల్) ధార సోలోమన్‌రాజ్‌కు శుక్రవారం వీడ్కోలు సన్మానం జరిగింది. డీజీఎం(పర్సనల్)గా కొత్తగూడెం ఏరియాకు బదిలీ అవుతున్న నేపథ్యంలో జీఎం కార్యాయలంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌వోటూ జీఎం శ్రీనివాస్ హాజరైయ్యారు. సోలోమన్ రాజ్‌కు పూలదండలు, శాలువలతో ఘనంగా వీడ్కో లు పలికారు. కార్యక్రమంలో రాజిరెడ్డి, రఘువీరారెడ్డి, వెంకట్‌రావు, శ్రీనివాస్, లక్ష్మినారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు





మంథని వాయినాలు ఇచ్చుకుంటున్న మహిళలు, రామగిరిలో పూజలు

మంథని: శ్రావణ శుక్రవారం సందర్భంగా మంథని శ్రీ మహాలక్ష్మి, శ్రీలతితాంభిక, శ్రీ కన్యకాపరమేశ్వరి, శ్రీలక్ష్మినారాయణస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు, వరలక్ష్మి వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే భక్తులు గోదావరి నది తీరాలకు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలకరించారు. భక్తులు అమ్మవారికి సారే, ఒడిబియ్యం, పూలు, పండ్లు, గాజులు, తాంబూలం, కొబ్బరి కాయ, సుగంధ ద్రవ్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో దాదాపు ఐదు వందలకు పైగా మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. ముత్తైదువులకు, చిన్నపిల్లలకు గాజులు, తమ్మలపాకులు, పెసర్లు, శనగలను వాయినాలిచ్చి తమ సౌభాగ్యాన్ని కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. వేద పండితులు మారుపాక ప్రశాంత్ శర్మ, వొజ్జల గణేష్‌శర్మల ఆశీర్వచనం తీసుకున్నారు. శ్రీ లలితాంభిక ఆలయంలో శ్రీ లలితా సహస్ర పారాయణాన్ని పఠించారు. శైవ, వైష్ణవ, అమ్మవారి ఆలయాల్లో భక్తుల సందడి కొనసాగింది. రాత్రి ప్రత్యేక భజన కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో మంథని, పరిసర గ్రామాల్లో నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రామగిరిలో...

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలోని కోదండరామాలయం, లద్నాపూర్‌లోని గోదారంగనాయకస్వామి ఆలయాల్లో శుక్రవారం ఘనంగా శ్రావణ వరలక్ష్మి వ్రతాలను అత్యంత భక్తి శ్రద్ధల మధ్య జరుపుకున్నారు. ఆలయాల్లో వేదపండితలు మంత్రోచ్ఛరణల మధ్య సుమారు 3 వందల మంది లక్ష్మి పూజల్లో పాలుపంచుకున్నారు.

మృగాల్లా ప్రవర్తించిన పోలీసులు

బీజేపీ దళిత మోర్చ కార్యదర్శి వెంకటరమణ

మంథని: సిరిసిల్ల జిల్లా నేరేళ్లలో పేద వర్గాలపై దాడిని బీజేపీ దళిత మోర్చ ఖండిస్తుందని రాష్ట్ర కార్యదర్శి క్యాంతం వెంకటరమణ వెల్లడించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఘటనలో పోలీసులు మానవ మృగాళ్ళలా ప్రవర్తించారన్నారు. వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విచారకమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన బడుగు, బలహీన వర్గాలపై ప్రభుత్వం దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులకు పాల్పడటం సిగ్గు చేటన్నారు. నేరెళ్ల సంఘటన పేద వర్గాల అణిచివేతకు నిదర్శమన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. నియోజకవర్గాల వారీగా దళితుల్లో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని సన్మానించే కార్యక్రమాల తోపాటు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం శంకర్, జిల్లా



మాట్లాడుతున్న వెంకటరమణ

ఉపాధ్యక్షుడు గొర్రె రాజు, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ, ప్రధాన కార్యదర్శి గడ్డం సతీష్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

దళితులకు అన్యాయం చేయవద్దు

మంథనిరూరల్: మండలంలోని ఆరెంద గ్రామంలోని సర్వే నెం. 437లో భూమిని సర్వే చేయడానికి వెళ్ళిన అధికారులను గ్రామస్థులు శుక్రవారం అడ్డుకున్నారు. 50 యేళ్ళ క్రితం దళితులకు ప్రభుత్వం భూమి కేటాయించిందని, ఆభూమిలో మళ్ళీ సర్వే నిర్వహించి దళితులకే ఇస్తామని అధికారులు సర్వే నిర్వహించడం సరికాదని మాజీ సర్పంచ్ నూకల బానయ్య ఆధ్వర్యంలో ఆర్ఐ వెంకట్రాజం, సిబ్బందిని అడ్డుకున్నారు. సర్వే నెం. 437లో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని దళితులకు కేటాయిస్తే తమకు ఎలాంటి ఇబ్బంది లేదని, అలా కాకుండా భూములను స్వాధీనం చేసుకోవటానికి అధికారులు ప్రయత్నించడం సరికాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాగు చేసుకుంటున్న రైతులకు అన్యాయం చేయవద్దని వారు కోరారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

కమాన్‌పూర్ : పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్దత కలిపించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంథని సామ్మెల్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన రిలే నిరాహారదీక్ష శుకవ్రారం మూడో రోజుకు చేరుకుంది. దీక్ష శిబిరాన్ని శుక్రవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంథని సామ్మెల్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడు తు వర్గీకరణ బిల్లుపై 24 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా ఇప్పటికీ అధికార పార్టీల అలసత్వం, ప్రతిపక్షాల నిర్లక్ష్యంతో వర్గీకరణ బిల్లుకు నోచుకోలేదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మం థని చందు, మండల అధ్యక్షుడు పొయిల ఓదెలు, మల్లేష్, ఈదునూరి వెంకటేష్, కుమార్, పోచాలు, శ్రీనివాస్, సురేష్, తదితరులున్నారు.

ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ప్రవీణ్

మంథని(రామగిరి): సింగరేణి ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం ఆర్జీ-3 అధ్యక్షుడిగా ప్రవీణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు టి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. నానియామాకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరి కృతజ్ఞలు తెలిపారు.

మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని

సీఎం దిష్టిబొమ్మ దహనం

ముత్తారం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన ఏర్పాటు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అడవిశ్రీరాంపూర్ చౌరస్తాలో శుక్రవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వెల్పుల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు నిరాశ ఎదురైందన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెబుతూ రేషనలైజేషన్ పేరుతో పాఠశాలలను మూసివేయిస్తుందన్నారు. ప్రభుత్వ కళశాలల్లో మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీలు మరిచారన్నారు. మూడు నెలలు గడుస్తున్నా విద్యార్థులపై పట్టింపులేదన్నారు. ఇప్పటికైన కళశాలల్లో మధ్యాహ్న బోజనం పథకం ప్రారంభించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో రామక్రిష్ణ, సాగర్, రాజు, సందీప్,రాజు, కుమార్, శ్యాం కుమార్, శ్రీమాన్ పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మానసిక ఒత్తిడికి గురి కావద్దు...

- పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి
- ఏసీపీ అపూర్వరావు



మాట్లాడుతున్న ఏసీపీ



పరేడ్‌ను పరిశీలిస్తున్న ఏసీపీ అపూర్వరావు

గోదావరిఖని: పోలీసులు మానసిక ఒత్తిడికి గురి కావద్దని, ప్రతి ఒక్కరూ ఆశావాహ దృక్పథంతో ఆలోచించి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు సిబ్బందికి పిలుపునిచ్చారు. శుక్రవారం వారంతపు పరేడ్ సందర్భంగా పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అపూర్వరావు మాట్లాడుతూ చాలా మంది చిన్నచిన్న అపజయాలు, జీవితంలో అనుకోకుండా జరిగిన సంఘటనల గురించి అదేపనిగా ప్రతికూల దృక్పథంతో ఆలోచించి సమాజంలోని వివిధ రకాల వ్యక్తులతో సంబంధాలుకొనసాగించలేక పోతున్నారని, అలాంటి వారు మానసిక రుగ్మతలకు లోనవుతున్నారన్నారు. అలాంటి వారు దృక్పథం మార్చుకున్నప్పుడే సరైన ఆలోచన విధానం అమలవుతుందన్నారు. ఉన్నతాధికారులు సూచించిన పనులను క్రమశిక్షణతో చేస్తూ ప్రతిభను మెరుగు పర్చుకోవాలని సూచించారు. తగాదాలకు, మానసిక ఒత్తిడికి గురై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ పరేడ్‌లో ఏఆర్ అడిషనల్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్‌డీఎస్పీ నాగేంద్ర, సీఐలు వెంకటేశ్వర్లు, దేవారెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, మహేందర్, మస్తాన్, వెంకన్న, మధుసూధన్, చంద్రకుమార్, ప్రమోద్‌రెడ్డి, ఆర్ఎస్ఐలు మధుకర్, శ్రీనివాస్, విఠల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ

పాలకుర్తి: రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచిన నుంచి పాలకుర్తి మండలంలో చేస్తున్న అభివృద్ధి పనులపై శుక్రవారం ఎంపీపీ ఆడెపు రాజేశం పరిశీలన జరిపారు. కొత్తపల్లి, రామారావుపల్లి, పుట్నూర్, జయ్యారంలలో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తపల్లిలో రూ.1కోటితో అభివృద్ధి పనులు జరిగాయని, రూ.40లక్షల పనులు చేయాల్సి ఉందని, రామారావుపల్లిలో రూ.70 లక్షల పనులు పూర్తయ్యాయని, రూ.35లక్షల అభివృద్ధి పనులు చేయాల్సి ఉన్నాయని, పుట్నూర్, జయ్యారంలలో రూ.1.70కోట్ల పనులు పూర్తయ్యాయని, మరో రూ.10లక్షల పనులు చేయాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీహెచ్ రాజ్‌కుమార్, నాయకులు పొన్నం సత్తయ్య, బొడ్డు రాయమల్లు, సంజీవ్, చందర్, కొండ నారాయణ, సర్పంచ్ శేర్ల లక్ష్మీపతి, మధునయ్య, పన్నాల లక్ష్మణ్, మహేస్, నరేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

లక్ష్మీనగర్: ఆర్‌టీసీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు కనీస వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టర్ శ్రమదోపిడీకి గురి చేస్తున్నాడని ఆర్‌టీసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్ ఒక ప్రకటనలో ఆరోపించారు. లేబర్ కమిషనర్ సమక్షంలో రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్ కాంట్రాక్టర్, యూనియన్ల మధ చర్చలు జరిగి ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సినిమా గైడ్

రాజేష్	:	దర్శకుడు
ఊర్వశి	:	గౌతమ్‌నంద
శ్రీనివాస	:	నక్షత్రం
న్యూఅశోక	:	ఫిదా

12న భారీ ఎత్తున హరితహారం

10వేల ప్లాస్టిక్ ట్రీగార్డ్స్ కొనుగోలుకు నిర్ణయం

కోల్‌సిటీ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు విడుత హరితహారంలో భాగంగా 12న భారీ ఎత్తున మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో హరితహార కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ వివరాలను మేయర్ శుక్రవారం ప్రకటించారు. నాటిన మొక్కలను కాపాడేందుకు 10వేల ప్లాస్టిక్ ట్రీగార్డ్స్, సపోర్ట్ కర్రలు కొనుగోలు చేయడానికి నిర్ణయించినట్లు తెలిపారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నిర్వహించే హరితహారం ఈ కార్యక్రమానికి ఆర్‌టీసీ ఛైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎంపీ బాల్క సుమాన్, జిల్లా కలెక్టర్ లను ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు కార్పొరేషన్‌లో 66వేల మొక్కలు నాటామని, ఇంకా 57వేల మొక్కలు నాటాల్సి ఉందని తెలిపారు. డివైడర్ల మధ్యలో మొక్కలను సంరక్షించడానికి డ్రిప్ సిస్టం, మొక్కలు సంరక్షిస్తున్న వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు ఇవ్వాలని, పూల మొక్కలకు ఎక్కువ డిమాండ్ ఉన్న దృష్ట్యా వచ్చే హరితహారంలో ఎక్కువ సంఖ్యలో పూలమొక్కలు పెంచేందుకు నిర్ణయించారు. అలాగే హరితహారం నిరంతరం కొనసాగించాలని, గోదావరినది ఒడ్డున ఉన్న హిందు స్మశాన వాటికలో స్మృతివనం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. మరణించిన వారికి గుర్తుగా ఒక మొక్కను నాటి సంరక్షించడం ఈ స్మృతి వనం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ జాన్‌శామ్‌సన్, డిప్యూటీ కమిషనర్ ఎం వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు పీచర శ్రీనివాస్, ధరణి స్వరూప, షేక్ బాబుమియా, ఎండీ నస్రిన్‌బేగం, కో ఆప్షన్ సభ్యురాలు తస్రీమ్ భాను పాల్గొన్నారు.

'వారసత్వ ఉద్యోగాలు ఇప్పించడంలో ప్రభుత్వం విఫలం'

కళ్యాణ్‌నగర్: సింగరేణి వారసత్వఉద్యోగాలు ఇప్పించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించకుండా నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని భారతీయ జనతా దళిత మోర్చ రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ అన్నారు. 49శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం వారసత్వఉద్యోగాల సమస్యలపై నివేదించాలని ఇప్పుడు మాట్లాడుతున్నారని, అప్పుడు గుర్తుకురాలేదా అని విమర్శించారు. ఉద్యోగాలపై హై కోర్టులో సరైన వాదన వినిపించలేక చతికిల పడి హడావిడిగా సుప్రీం కోర్టులో కేసు వేసి అబాసుపాలైందని, ప్రభుత్వం ఇప్పుడు నక్క వినయాలు ప్రదర్శిస్తుందని, 25వేల మంది కాంట్రాక్టు కార్మికులకు పెంచిన వేతనాలు అందజేయాలని జాతీయ మినిమమ్ వేజ్‌బోర్డు అనేక సార్లు విజ్ఞప్తి చేసినా పెడ చెవిన పెడుతున్నారని, మెడికల్ కళాశాల ఏర్పాటును తుంగలో తొక్కారన్నారు. ఇప్పటికైనాప్రభుత్వ తన విధానాన్ని మార్చుకోవాలని కోరారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



బంద్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఎస్ఎఫ్ నాయకులు

కోల్‌సిటీటౌన్: కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న విద్యాసంస్థల బంద్ తలపెట్టినట్టు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి ఓదెలు తెలిపారు. శుక్రవారం గోదావరిఖని మార్కండేయకాలనీలో జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణపై ప్రభుత్వం జాప్యాన్ని వీడాలని లేకపోతే మాదిగ విద్యార్థుల ఆవేశాన్ని చూడాల్సి వస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాల నాన్చుడు ధోరణికి నిరసనగా తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బంద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి పుల్లల నరేష్, మహేష్, సాయి వెన్నెల, రామగిరి సాయి, మౌనిక, సువర్ణ, సంహిత, అమూల్య, సిద్ధార్థ, శ్రీనివాస్, రాఖి, సుభాష్ పాల్గొన్నారు.

42వడివిజన్‌లో చెత్త డబ్బాల పంపిణీ



చెత్తడబ్బాలను పంపిణీ చేస్తున్న నాయకులు

య్యైటింక్లయిన్‌కాలనీ: కార్పొరేషన్ 42వడివిజన్‌లో ప్రజలకు చెత్తడబ్బాల పంపిణీని పారిశుధ్య విభాగం శుక్రవారం ప్రారంభించింది. సంతోష్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో తడిపొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు వీలుగా ఆకుపచ్చ, నీలం రంగు డబ్బాలను ప్రజలకు అందజేశారు. రామగుండం కార్పొరేషన్ స్వచ్ఛ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వాములు కావాలని, కార్పొరేషన్ సిబ్బంది, టీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ బండారి రవి, నాయకులు మేడిసదానందం, బాలరాజు, ముప్కశ్రీనివాస్, పులిరాకేష్, గోపాల్‌రావులు పాల్గొన్నారు.

పోలీసుల హరితహారం



మొక్కలు పంపిణీ చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజయ్య

పాలకుర్తి: పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో పోలీసులు శుక్రవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. బసంత్‌నగర్ హెడ్ కానిస్టేబుల్ వై రాజయ్య ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీనివాస్ గ్రామంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామస్థులకు మొక్కలు పంపిణీ చేశారు.

ఇంటింటా మొక్కల పంపిణీ

లక్ష్మీనగర్: గోదావరిఖని గాంధీనగర్‌లో శుక్రవారం హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఇంటింటికి వెళ్లి మొక్కలు పంపిణీ చేశారు. ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. టీఆర్ఎస్ నాయకుడు అచ్చేవేణు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో నాయకులు యాసర్ల తిమోతి, ప్రభుదాస్, హన్మంతు, యామల్‌రెడ్డి, సురేష్, రాజేందర్, ప్రేమ్‌కుమార్, మల్లయ్య పాల్గొన్నారు.

వలంటీర్ల స్వచ్ఛ భారత్

కోల్‌సిటీటౌన్: గోదావరిఖని శారదానగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. కళాశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ డీ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య అధ్యాపకులు గోపాల కృష్ణ, కవిత, రాజ్యలక్ష్మి, జుబేదాభాను పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించండి

లక్ష్మీనగర్: పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించి సీజనల్ వ్యాధులను తరిమేయాలని రామగుండం పీహెచ్‌సీ మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ శిల్పిని అన్నారు.

మలేరియా, డెంగ్యూ నియంత్రణ మాసోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పెద్దపల్లి పిలుపు మేరకు గోదావరిఖని చౌరస్తా వరకు అవగాహనర్యాలీ నిర్వహించారు. అనంతరం శిల్పిని మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, దోమలు వృద్ధి చెందకుండా అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఇసుక లారీలతో కొనసాగుతున్న ప్రమాదాలు

సుల్తానాబాద్ : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇసుక లారీల వల్ల ప్రమాదాల పరంపర కొనసాగుతున్నట్లు యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఊట్ల వరప్రసాద్, జడ్పీటీసీ రమ అన్నారు. ఇసుక లారీ ఢీకొని మరణించిన ఎస్కె రియాజ్ మృతదేహాన్ని శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఇసుక మాఫియా ప్రభుత్వ కనుసన్నల్లో జరుగుతుందన్నారు. విచ్చలవిడిగా ఇసుక లారీలు రోడ్లపైవెళ్తుడటం తో ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాల కోల్పోతున్నారని పేర్కొన్నారు.

నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్


నర్సింహులపల్లిలో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న కొప్పుల ఈశ్వర్

ధర్మారం : నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహులపల్లి, కానంపల్లి గ్రామాల్లో సీసీ రోడ్డు, దోబీఘాట్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు పరిచేందుకు గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రవాణా పరంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో గ్రామాలకు నూతనంగా ఆర్టీసీ బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామాల్లో అసంపూర్తిగా మిగిలి ఉన్న మిషన్ కాకతీయ చెరువుల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసే ప్రతి పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందకు గాను క్షేత్ర స్థాయిలో అధికారులు పనిచేయాలని అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లీశ్వరీ, నర్సింహులపల్లి, కానంపల్లి గ్రామాల సర్పంచులు ఆకుల రాజయ్య, ఐత స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్త నర్సింహం, కొత్తూర్ ఎంపీటీసీ తాళ్లపల్లి లింగయ్యగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కట్ట స్వామి, వేల్పుల నాగరాజు, గంధం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



పంటల సాగు విధానంపై సూచనలు ఇస్తున్నాం

సాయిశాంతన్ కుమార్, ఏవో, ధర్మారం

పంటల సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారా..?

మండలంలో అన్ని గ్రామాల్లో పంటల సాగు విధానంపై నూతన పద్ధతులను వివరించాం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ఏ పంటలు సాగు చేయాలో వివరించాం. ఎప్పటికప్పుడు రైతులకు తగు సుచనలు, సలహాలు ఇస్తున్నాం.

మండలంలో ఏ పంట ఎక్కువగా సాగు చేశారు..?

మండలంలో ఇప్పటివరకు 2వేల100 ఎకరాల్లో వరి, 4వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. 1200 ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. మండలంలో ఈ సంవత్సరం తక్కువ వర్షపాతం నమోదైంది. వ్యవసాయానికి 24గంటల కరెంట్ సరఫరా చేస్తామని ప్రకటించడంతో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేశారు.

ప్రభుత్వం నుంచి సబ్సిడీ యూనిట్లు మంజూరయ్యాయా..?

మండలానికి సబ్సిడీపై వచ్చిన 200టార్పాలిన్ కవర్లను రైతులకు అందించాం. ఎరువులు పంపిణీ ప్రక్రియ కొనసాగుతోంది. కవర్లు తీసుకునే రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదిస్తే వివరాలు తెలియజేస్తాం.

- ధర్మారం

‘2019 ఎన్నికల్లో బీజేపీదే అధికారం’


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్

కాల్వశ్రీరాంపూర్: తెలంగాణలో 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పాండవుల గుట్టపైన బీజేపీ మండల కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమవేశానికి దిలీప్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి కార్యకర్త బూత్‌లను పటిష్టం చేయాలన్నారు. అమిత్‌షా ఉత్తరప్రదేశ్‌లో బూత్‌లను పటిష్టం చేయటంతోనే ఆ రాష్ట్రంలో బీజేపీ అధిక సీట్లు సాధించి అధికారంలోకి వచ్చిందన్నారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 17 మంది సీఎం పదవీకోసం పోటీ పడుతారన్నారు. బీజేపీలో అలాంటి సంస్కృతి ఉండదన్నారు. రాష్ట్రంలో కూడా టీఆర్ఎస్‌లో కూడా కుటుంబ పాలన నడుస్తుందన్నారు. కేసీఆర్ దురహంకారంతో మాట్లాడుతున్నాడన్నారు. ప్రధాని మోదీ దేశంలో ఎన్నో పథకాలు పెడితే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలను ప్రజలకు చేరకుండా నీరుగారుస్తుందన్నారు. కేసీఆర్ నిజాం రాజును అనుకుని రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్నాడన్నారు. ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల్లో ముందుండి రాబోయే ఎన్నికల్లో సర్పంచ్‌తోపాటు అన్ని పదవులు దక్కించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు జంగ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల రాజేందర్, ఎంపీటీసీ ఎనగందుల వెంకటేశ్, నియోజవర్గ ఇన్‌చార్జి పిన్నింటి రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దొమ్మటి శ్రీనివాస్, చకెనపల్లి శంకరాచారి, జంజర్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి


ఎలిగేడు పీహెచ్‌సీలో మొక్కలు నాటుతున్న వైద్యులు

సుల్తానాబాద్ : విద్యార్థులు తమ పాఠశాలలు, కళాశాలల్లో నాటిన మొక్కలను సంరక్షించాలని స్థానిక ఎస్ఐ రాజు అన్నారు. మండల కేంద్రంలోని పలు ప్రైవేటు విద్యాసంస్థల ఆవరణల్లో గురువారం విద్యార్థులతో కలిసి ఎస్ఐ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ లకుపతి, మాటేటి సంజీవ్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు : మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, సివిల్ డిస్పెన్సరీలో హరితహారంలో భాగంగా శుక్రవారం వైద్యాధికారి ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడానికి ఇచ్చిన ప్రాముఖ్యత పెంచడంలో చూపించాలన్నారు. ప్రతీ ఒక్కరు వీటిపై బాధ్యత స్వీకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గంగమరాజు, హోమియో వైద్యుడు కేశవరెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దు

కలెక్టరేట్: కమ్యూనిస్టు పార్టీలపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర సదానందం సీఎం కేసీఆర్‌కు సూచించారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచిత వ్యాఖ్యాలకు నిరసనగా ప్లకార్డులు పట్టుకుని కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాటం చేసి నైజాం నవాబ్‌లను గద్దెదించిన ఘనత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. కుటుంబ పాలనతో ఇష్టమొచ్చినట్లు పాలన సాగిస్తూ ప్రజలకు ఉచిత హామీలను ఇస్తూ, మభ్యపెట్టి పబ్బం గడుపుకుంటున్నావన్నారు. సీపీఐ ప్రజాసంఘాల నాయకులు పెర్క సతీష్, మద్దెల దినేష్, కుక్క ప్రశాంత్, రాజశేఖర్, విజయ్, ఆరెపల్లి మానస్, కుమార్, ప్రవీణ్, రాకేష్, ఉదయ్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

సంగీత -ఫిదా

శ్రీనివాస- గౌతమ్‌నంద

మండల పరిషత్ కార్యాలయం తనిఖీ

ధర్మారం : ధర్మారం మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం కరీంనగర్ జడ్పీ సీఈవో జి.పద్మజరాణి ఆకస్మీకంగా తనిఖీ చేశారు. జడ్పీ 13వ ఆర్థిక సంఘం, బీఆర్‌జీఎఫ్‌కు సంబంధిచిన నిధుల రికార్డులను ఆమె పరిశీలించారు. అదేవిధంగా ఇతర పథకాల ద్వారా మంజూరైన నిధులు వినియోగంపై ఆమె ఇన్‌చార్జి ఎంపీడీవో చంద్రప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు.

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సంపత్

ఎలిగేడు : మండల కేంద్రానికి చెందిన న్యాతరి సంపత్‌ను యువజ.న కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ విభాగం మండల అధ్యక్షుడు వెంకటేశ్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తన ఎంపికకు కృషి చేసిన ప్రతి కాంగ్రెస్ నాయకుడికి సంపత్ కృతజ్ఞతలు తెలిపాడు. మండలంలో యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజల పక్షాన పోరాడుతానని తెలిపారు.

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రాజయ్య

కాల్వశ్రీరాంపూర్: రిటైర్డ్ సింగరేణి కార్మికుల, ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా సిలివేరు రాజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు నెరువట్ల నర్సయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా మునిగాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చొప్పరి రాజయ్య, కార్యదర్శిగా పోతరవేని రాయమల్లు, కోశాధికారిగా కాదాసి యెల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా మంద నరసింహారెడ్డి, పెంట మచ్చాలు, మూల రాజం, పాసికంటి మల్లు ఎన్నికైనట్లు నర్సయ్య పేర్కొన్నారు..

ఘనంగా వరలక్ష్మీ పూజలు

కాల్వశ్రీరాంపూర్ : శ్రావణ రెండో శుక్రవారం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాలు మహిళలతో కిక్కిరిశాయి. మహిళలు సూర్యోదయానికి ముందే లేచి మంగళస్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు.

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్: శ్రావణమాసం అందునా మహిళలకు ఎంతో పవిత్రమైన వరలక్ష్మీ శుక్రవారం కావడంతో ఆలయాల్లో మహిళలు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. అమ్మవారి రూపాన్ని, ప్రతిమను అందంగా తీర్చిదిద్ది, పూలతో అలంకరించి వత్రాన్ని ఆచరించారు. పండ్లు, పూలతో పాటు పలు రకాల నైవేద్యాలను సమర్పించుకుని పూజా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ ఆడపడుచులు, మహిళలు ఒకరికొకరు ఇంటికి వెళుతూ పసుపుకుంకుమ, తంబూలాలు స్వీకరించగా, మరికొందరికి వాయనాలు అప్పగించారు. ఆయురారోగ్యాలు, ఐష్టశ్వర్యాలు, నిండు ముత్తైదువతనాన్ని ఇచ్చే వరలక్ష్మీ అమ్మవారికి మహిళలు పూజలు నిర్వహించారు. ధానధర్మాలు చేశారు. పండితులు, పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

ఓదెల : ఓదెల తహసీల్దార్‌గా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన. ఉదయ్ కుమార్ రామగుండం తహసీల్దార్‌గా బదిలీకాగా, అదే మండలం నుంచి శ్రీనివాసరావు ఇక్కడికి బదిలీపై వచ్చారు. పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఇద్దరు తహసీల్దార్లను ఘనంగా సన్మానించి స్వాగతం, వీడ్కోలు పలికారు.

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

సుల్తానాబాద్ : విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాలాజీరావు, టీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు సూర శ్యాం అన్నారు. మండల కేంద్రంలోని పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం విద్యార్థులకు టీఆర్ఎస్వి సభ్యత్వ ం ఇచ్చారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని, తర్వాత నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకుని ఎదగాలన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు చదువుకునే అవకాశాలను ప్రభుత్వం ఉచితంగా కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, తిప్పారపు దయాకర్, సంజీవరెడ్డి, చంద్రమౌళి, టీఆర్ఎస్వీ నేతలు బండి సంపత్, క్యాదాసి సంజీవ్, వాహిద్, సందీప్, ప్రేమ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ వర్సెస్ ఆర్టీసీ చైర్మన్

గోదావరిఖని : జిల్లాలో ఆర్టీసీ చైర్మన్, రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మధ్య వివాదం ముదిరింది. రామగుండం తహసీల్దార్ శ్రీనివాసరావుపై బదిలీ వేటుతో ఈ ఇద్దరి మధ్య వివాదం రాజుకున్నది. శ్రీనివాసరావుపై కొన్ని నెలలుగా అవినీతి ఆరోపణల నేపథ్యంలో అప్పటి జేసీ హోదాలో కలెక్టర్ విచారణ జరుపడం, సీసీఎల్ఏకు నివేదిక పంపినప్పటి నుంచి వివాదం కొనసాగుతున్నది. ఇటీవల శ్రీనివాసరావును ఓదెలకు బదిలీ చేయడంతో ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రభాకర్‌రెడ్డితో నేరుగా యుద్ధానికి దిగారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అవినీతి పరుడంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌పై పలు ఆరోపణలతో లేఖ రాశారు. ప్రభాకర్‌రెడ్డి ఇటుక బట్టీ యజమానుల వద్ద, భూసేకరణలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, కమ్మర్ ఖాన్‌పేట్‌లోని గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకుల నుంచి కూడా డిమాండ్ చేసినట్టు పేర్కొన్నారు. అంతేకాకుండా రైస్ మిల్లులు, స్టోన్ క్రషర్ల దగ్గర మామూళ్లు దండుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. రామగుండం అర్బన్ ప్రాంతంలో ప్రభుత్వ భూములు కబ్జా జరుగుతున్నాయని తన దృష్టికి రావడంతో తహసీల్దార్ శ్రీనివాసరావును విచారణకు ఆదేశించానని, అతడు విచారణ జరుపుతుండగానే భూకబ్జాదారులకు సహాయం చేసే విధంగా తహసీల్దార్‌ను బదిలీ చేసినట్టు సత్యనారాయణ ఆరోపించారు. అతన్ని రెండు నెలలు కొనసాగించాలని తాను విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రభాకర్‌రెడ్డిపై గతంలోనే అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు భూసేకరణ అధికారిగా అనేక అవకతవకలకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. రామగుండం తహసీల్దార్‌పై వివిధ రకాల వివాదాలపై కలెక్టర్ సీసీఎల్ఏకు నివేదిక పంపాడన్నారు. కలెక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని, అతన్ని వెంటనే బదిలీచేయాలని లేఖలో కోరారు. ప్రొటోకాల్ వివాదంపై కూడా మరో లేఖ రాశారు. తన నియోజకవర్గంలో ప్రొటోకాల్ కాదని కలెక్టర్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడని, తాను ఈసాలతక్కళ్లపల్లి హరితహారంలో ఉండగానే కలెక్టర్ బసంత్‌నగర్‌లో హరితహారం నిర్వహించారని, తనకు ఎలాంటి సమాచారం లేకుండా కొందరు భూకబ్జాదారులు నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని బస్‌పాస్‌లు పంపిణీ చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ అయిన సోమారపు సత్యనారాయణ రామగుండం తహసీల్దార్ బదిలీ నేపథ్యంలో ఏకంగా జిల్లా కలెక్టర్‌పైనే అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేయడం ప్రభుత్వ వర్గాల్లో కలకలం రేపుతుంది. అదే సమయంలో తహసీల్దార్‌ను మరో రెండు నెలలు కొనసాగించాలని, అతడు సస్పెండ్ కాకుండా చూడాలని కోరడం చర్చనీయాంశం అవుతుంది.

వివాదాస్పదుడైన శ్రీనివాసరావు..

రామగుండం తహసీల్దార్‌గా పని చేసిన శ్రీనివాసరావుపై అనేక అవినీతి ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం, అంతర్గాం మిల్లు భూములను ప్రైవేట్ వ్యక్తుల పేర రికార్డులు మార్చడం వివాదాస్పదమైంది. అతనిపై సీసీఎల్ఏకు, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. ఆర్ఓఆర్ మ్యూటేషన్, భూయజమాన్య హక్కుల మార్పిడి, ఇసుక వే బిల్లులు తదితర ఫిర్యాదులపై అప్పటి కలెక్టర్ అలుగు వర్షిణి ఆదేశాలతో విచారణ జరిపారు. అప్పటి జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓలు తహసీల్దార్ కార్యాలయ రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపారు. ఈ విషయంలో అతనిపై చర్యలు తీసుకుంటారనే ప్రచారం జరిగింది. శ్రీనివాసరావుకు రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ అండదండలు ఉన్నాయని, అందుకే అతనిపై చర్యలు తీసుకోవడం లేదనే ప్రచాంర కూడా జరిగింది. ఇప్పుడు శ్రీనివాసరావు బదిలీ ఏకంగా కలెక్టర్, ఆర్టీసీ చైర్మన్ల మధ్య వివాదానికి దారి తీసింది. శ్రీనివాసరావు బదిలీపై ఆర్టీసీ చైర్మన్ ఏకంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయడం, కలెక్టర్‌నే బదిలీ చేయాలంటూ ఫిర్యాదు చేయడం ప్రభుత్వ వర్గాల్లో కలకలం రేపుతుంది.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పాఠశాలల మూసివేత



నిరసన తెలుపుతున్న డీఎస్‌యూ నాయకులు

పెద్దపల్లి కల్చరల్: ప్రభుత్వ నిర్లక్ష్యంతోటే పాఠశాలలు మూసివేతకు గురవుతున్నాయని డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల బద్రి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాఠశాలల మూసివేతను నిరసిస్తూ నిరసన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రాతినిథ్యం కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించకుండా వ్యవహరించి పరోక్షంగా మూసివేతలోకి నెట్టివేస్తున్నారని తెలిపారు. రేషనైలజేషన్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా ఐదువేల పాఠశాలలను, పెద్దపల్లి జిల్లాలో 83 పాఠశాలలను మూసివేయడానికి సిద్ధం చేశారన్నారు. దీనిని యావత్తు ప్రజానీకం వ్యతిరేకించాలని పేర్కొన్నారు. పెద్దపల్లిలోని బ్రాహ్మణపల్లి పాఠశాలను పిల్లలు లేరనే నేపథ్యంతో మూసివేసినట్లు నోటీసులు పంపడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. సకల సౌకర్యాలు కల్పించి పిల్లల మనోభావాలకు అనుగుణంగా నడిపిస్తే పాఠశాలలు మూసివేసే పరిస్థితి రాదన్నారు. ఇది ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అమృతరాజు, జనార్ధన్, అవినాష్, కరుణాకర్, అనిల్, రంజిత్, అజయ్, రాజ్‌కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

పెద్దపల్లి కల్చరల్: వాహనదారుల కొద్దిపాటి నిర్లక్ష్యంతో రహదారులపై జరుగుతున్న అకాల మరణాలను నివారించే ఉద్దేశ్యంతో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో జాగృతి మహిళ విభాగం జిల్లా కన్వీనర్ నెరేడుకొమ్మ వేదశ్రీ ఆధ్వర్యంలో మహిళలు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. అనంతరం తెలంగాణ జాగృతి జిల్లా కోకన్వీనర్ గండు కృష్ణమూర్తి, నియోజకవర్గ కన్వీనర్ బండారు కమలాకర్, టీజేఎస్ఎఫ్ నాయకులు వేల్పుల సాయిరాం, సుధీర్‌కు రాఖీలు కట్టి హెల్మెట్ బహుకరించారు. కార్యక్రమంలో మొలుగూరి స్వప్న, మహిళ నాయకురాళ్లు శ్రీవల్లి, స్వరూప, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీలను అడ్డుకున్న గ్రామస్తులు

మంథని రూరల్ : మండలంలోని గోపాల్‌పూర్ శివారులోని మానేరు నది నుంచి ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇసుకను గ్రామం మీదుగా తరలించడం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయని, ఇసుకను అక్రమంగా తరలిస్తున్నరంటూ టిప్పర్లను అడ్డుకొని ఇసుకను గ్రామంలో డంప్ చేయించారు. అయితే మంథనిలో చేపడుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వ ఆనుమతితోనే ఇసుకను మంథనికి తరలిస్తున్నట్లు కాంట్రాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.



టిప్పర్‌ను అడ్డుకుంటున్న గ్రామస్తులు

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు



సామూహిక వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు

పెద్దపల్లి కల్చరల్ : శ్రావణ రెండో శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ పూజలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం ఉదయాన్నే మహిళలు అమ్మవారిని ఆరాధించి కలశం, ప్రమిద, విగ్రహాల రూపంలో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పూజలు నిర్వహించారు. తొలుత వీరంతా పూజా వేదికను సిద్ధం చేసుకుని పసుపుతో అలికి బియ్యం పిండితో ముగ్గులు వేసి కుంకుమలు చల్లి అష్టదళ పద్మాలను వాటిపై ఉంచి సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి భార్గవ శర్మ వరలక్ష్మీ వ్రతం విశిష్టతను వివరించారు. శుక్రవారం లక్ష్మీ అమ్మవారిని కొలిస్తే సఖల సౌభాగ్యాలు చేకూరుతాయని పేర్కొన్నారు. వ్రతం అనంతరం మహిళలు తమలపాకులు, వక్కలు, పండ్లు, బెల్లం, నానాబెట్టిన శనగలు, పసుపు, కుంకుమ, పూలు, రవిక తోటి మహిళలకు వాయినాలుగా ఇచ్చిపుచ్చుకున్నారు. ఆలయాలతోపాటు కాలనీల్లో మహిళలు ఒకరి ఇళ్లకు ఒకరు వెళ్లి పసుపుబొట్లు పంచుకున్నారు. కాగా పెద్దపల్లి ట్రినిటి డిగ్రీ కళాశాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారి ప్రతిమను ఉంచి వ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తుల అలంకరణలో వచ్చిన విద్యార్థినులు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీతురెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కోలాటం ప్రదర్శనతో పోచమ్మకు బోనాలు



కోలాటం ప్రదర్శిస్తున్న కళాకారులు

ఓదెల: మండలంలోని కొమిరలో శుక్రవారం కోలాటం కళాకారుల కుటుంబాలు పోచమ్మతల్లికి బోనాలను సమర్పించారు. గ్రామంలో 51 మంది గ్రామీణ కళల్లో ప్రధానమైన కోలాటంలో నెలరోజుల పాటు శిక్షణ పొందగా ఇటీవలనే పూర్తి చేశారు. అనంతర పల్కల బస్వారెడ్డి, వాసుదేవరెడ్డి కళాకారులకు 51 చీరలు, కోలల జతలు అందజేశారు. అలాగే పోచమ్మతల్లికి పవిత్రమైన శుక్రవారం కళాకారులు కోలాటంతో గ్రామ దేవతకు బోనాన్ని సమర్పించారు. కోలాటంలో శిక్షణ పూర్తి చేసుకున్న తరువాత గ్రామదేవతలకు గ్రామీణ కళా ప్రదర్శనలతో బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఇప్పటి వరకు మండల కేంద్రంతోపాటు కొలనూర్, కనగర్తి తదితర గ్రామాలల్లో ఇదేవిధంగా కళా ప్రదర్శనలతో బోనాలను సమర్పించారు. గ్రామంలో నిర్వహించిన కళా ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో శిక్షకులు రాహుల్, పద్మ, గ్రామయువకులు నల్లగోని రాజయ్య, నాగపూరి శ్రీనివాస్, బొంగోని తిరుపతి, తోటపల్లి రాజ్‌కుమార్, కాసర్ల తిరుపతి, తోటపెల్లి మహేశ్, సతీష్, సుదర్శన్, రాజు పాల్గొన్నారు.


ఒలంపియాడ్ పరీక్షలో జిల్లా విద్యార్థుల ప్రతిభ

పెద్దపల్లి కల్చరల్: మండలంలోని కాసులపల్లి ట్రినిటి విద్యార్థులు నెల్లూరులో నిర్వహించి మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్-2017 నిర్వహించిన టెస్ట్‌లో ప్రతిభ కనబరిచారు. రాష్ట్రస్థాయిలో 4వ తరగతి చదువుతున్న సుప్రిజిత్ 4వ స్థానం పొందగా, జిల్లాస్థాయిలో 6వ తరగతి చదువుతున్న సాహితి మొదటి స్థానం, 7వ తరగతి చదువుతున్న సింధు మూడో స్థానం సాధించారు. వీరికి ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి చంద్రమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులు పొందారు. శుక్రవారం అవా ర్డులు పొందిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం అడప బాపురెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అభినందించారు.

ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్ : కరీంనగర్‌లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ శనివారం నుంచి చేపట్టే ఆమరణ నిరాహార దీక్ష పోస్టర్‌ను శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌గౌడ్ ఆవిష్కరించారు. బండారి సునీల్‌గౌడ్, కుంభం సంతోష్, గంగుల సంతోష్, యాదవ్, తమ్మడ బోయిన రాజ్‌కుమార్, క్రాంతి, సదానందం, భరత్, శ్రావణ్, అజయ్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	80.00	85.00
విత్‌స్కిన్	126.00	130.00
స్కిన్‌లెస్	156.00	160.00
బోన్‌లెస్	300.00	320.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

ఆసుపత్రిలో రిమాండ్ ఖైదీ మృతి

పోలీసుల చిత్రహింసల వల్లనే మృతి చెందాడని భార్య ఆరోపణ


మృతి చెందిన వెంకటేశ్


కరీంనగర్ క్రైం : కరీంనగర్ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కడమంచి వెంకటేశ్(25) కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. వెంకటేశ్‌ను సిరిసిల్ల జి ల్లా ఎల్లారెడ్డిపేట పోలీసులు 25 రోజుల కిందటే అదుపులోకి తీసుకుని చిత్రహింసలకు గురి చేశారని, ఆ గాయాలతోనే అనారోగ్యంపాలుకాగా పోలీసులు, ఆసుపత్రి వైద్యులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటంతోనే వెంకటేశ్ మృతి చెందాడని మృతుడి భార్య రేణుక, కుటుంబ సభ్యులు ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రితో చికిత్స పొందుతున్న సమయంలో మలద్వారం నుంచి రక్తస్రావం అయినా కూడా వైద్యులు పట్టించుకోలేదని ఆరోపించారు. బంగారం చోరీ చేశానని వెంకటేశ్‌ను చేయని నేరాలు ఒప్పుకోమని ఎల్లారెడ్డిపేట పోలీసులు తీవ్రంగా కొట్టారని వెంకటేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో తనతో చెప్పాడని అతడి భార్య తెలిపింది. తన భర్తను పోలీసులు చిత్రహింసలకు గురి చేసి పొట్టనపెట్టుకున్నారని వాపోయింది. ఇద్దరు చిన్న పిల్లలు సమ్మక్క(4), జంపన్న (8 నెలలు)లతో తన బతుకును బజారుపాలు చేశారని రోదించటం అందరినీ కలచి వేసింది. ఎల్లారెడ్డిపేట పోలీసులు వెంకటేశ్ అదుపులోకి తీసుకున్న విషయం తెలుసుకుని నాలుగు రోజులు అక్కడి పోలీసు ఠాణా చుట్టూ తిరిగినా వెంకటేశ్ ఆచూకీ తెలిపలేదని చివర కు ఆసుపత్రిపాలు చేసి ప్రాణాలు తీశారని ఆరోపించారు. వెంకటేశ్ మృతి వార్త తెలుసుకున్న అతడిభార్య రేణుక, ఇతర కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని కొద్దిసేపు ఆందోళన చేశారు. వేములవాడలోని బావుపేటకు చెందిన వెంకటేశ్‌ను దొంగతనం కేసులో ఎల్లారెడ్డిపేట పోలీసులు అరెస్టు చేసి జూలై 13న కరీంనగర్ జైలుకు రిమాండ్‌కు తరలించారు. రిమాండ్‌లో ఉన్న వెంకటేశ్‌కు 26న తీవ్ర జ్వరంరాగా జైలు అధికారులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న వెంకటేశ్ గురువారం రాత్రి 9:20 గంటలకు మృతి చెందాడు. మృతుడి కుటుంబం బుడగజంగాలకు చెందినవారు. ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో నాలుగు చోరీ కేసుల్లో జూలై 13న రిమాండ్ చేయగా 22న గంభీరావుపేట పోలీసులు పిటివారెంట్‌పై వెంకటేశ్‌ను కోర్టులో హాజరుపరిచారు. వెంకటేశ్ తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. వైద్యం అందిస్తుండగానే పరిస్థితి విషమించి మృతి చెందాడని కరీంనగర్ రెండవ ఠాణా సీఐ టి మహేష్‌గౌడ్ తెలిపారు. కరీంనగర్ జడ్జి, ఆర్‌డీఓ సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

ఆటోను డీకొట్టిన టిప్పర్

10మందికి గాయాలు

ఇల్లంతకుంట : అతివేగంగా వచ్చిన టిప్పర్ ఆగి ఉన్న ఆటోను డీకొట్టడంతో అందులో కూర్చున్న 10 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులు చికిత్స పొందుతున్నారు. మండలంలోని అనంతగిరి గ్రామానికి చెందిన కునవేని బాలవ్వ, కనుకవ్వ, నీరజ, తీగల భూదవ్వ, మిడిదొడ్డి ఎల్లవ్వ, రెడ్డి లక్ష్మి, నర్సవ్వ అదే గ్రామానికి చెందిన రాయమల్లు ఆటోలో పత్తిలో పనిచేయడానికి వెలుతున్నారు. అనంతగిరి సమీపంలోని కమాన్‌వద్ద ఆటోను ఆపుకున్నారు. ఇసుకను ఖాళీ చేసి వస్తున్న టిప్పర్ ఒక్కసారిగా వచ్చి ఆటోను ఢీకొట్టింది. దీంతో ఇందులో కూర్చున్న వారు ఎగిరి రోడ్డుపై పడ్డారు. వీరిలో భూదవ్వ, రెడ్డి లక్ష్మి, ఎల్లవ్వలకు తీవ్రగాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి, మిగతావారిని సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు. క్షతగాత్రులను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆయన సూచించారు. గాయపడ్డ వారిని ఆదుకుంటామన్నారు.

ఆగి ఉన్న వ్యాన్‌ను ఢీకొన్న ఇసుక లారీ : వ్యాన్ డ్రైవర్ మృతి


రియాజ్(ఫైల్)

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండలంలో ఆగి ఉన్న వ్యాన్‌ను ఇసుక లారీ ఢీ కొన్న ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ శుక్రవారం మృతి చెందాడు. మండలంలోని దుబ్బపల్లి వద్ద ఆగి ఉన్న కోళ్ల వ్యానును గురువారం అర్థరాత్రి ఇసుక లోడ్‌తో కరీంనగర్ వైపు వెళుతున్న ఏపీ 07 యుఏ 1188 నెంబర్‌గల లారీ వ్యానును వెనుక వైపు నుంచి ఢీ కొంది. ఈ ప్రమాదంలో కోళ్ల వ్యాను డ్రైవర్ ఎస్‌కె రియాజ్(43)మృతి చెందాడు. మంచిర్యాల జిల్లా లక్షేటిపేట నుంచి కోళ్ల కోసం సుల్తానాబాద్ మండలంలోని దుబ్బపల్లి శివారులోని ఓ కోళ్లఫారం వద్దకు ఎస్‌కె రియాజ్ కోళ్ల వ్యాన్‌ను నిలుపుకున్నాడు. ఇసుక లారీ అతివేగంతో వచ్చి కోళ్ల వ్యానును వెనుకనుంచి ఢీ కొంది. ఈ ఘనటలో వ్యానులో స్టీరింగ్‌పై కూర్చున్న డ్రైవర్ ఎస్‌కె రియాజ్ గాయాలతో మృతిచెందాడు. మృతుడి భార్య రహేనాబేగం ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఇసుక లారీ డ్రైవర్ నాగర్‌కర్నూల్‌కుచెంది కొండూరి నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీకొని బాలికకు తీవ్ర గాయాలు

మంథని: స్థానిక గాంధీచౌక్‌లో ద్విచక్రవాహనం ఢీకొని మండలంలోని ఎక్లాపూర్ గ్రామానికి చెందిన నాంపెల్లి సుమంతి అనే బాలికకు శుక్రవారం తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో షాపింగ్ చేయడానికి గాంధీచౌక్‌లో ఆటోలో నుంచి దిగి షాపు వద్దకు వెలుతోంది. ఈ సమయంలో ముజాఫర్ అనే యువకుడు అతివేగంగా ద్విచక్ర వాహనంపై వచ్చి సుమంతిని ఢీకొట్టాడు. ద్విచక్ర వాహనం ఢీ కొట్టడంతో సుమంతి కొద్ది దూరం ఎగిరి పడటంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. బాలికను హుటా హుటిన స్థానికి ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు.

బీదర్ టు జగిత్యాల.. వయా జన్నారం

● దొంగచాటుగా జగిత్యాలకు గుట్కా సరఫరా ● నలుగురి అరెస్టు, రూ.3.49 లక్షల నగదు స్వాధీనం
● రూ.2 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లతో పాటు రెండు వాహనాలు సీజ్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : జగిత్యాలలో గుట్టు చప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం సాగుతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ నుంచి జగిత్యాలకు రహస్యంగా గుట్కా చేరవేస్తున్నారు. వారానికి రూ.50 లక్షలు విలువ చేసే గుట్కా జగిత్యాలకు సరఫరా అవుతోంది. చాలా కాలంగా ఈ వ్యవహారం సాగుతుండగా, జిల్లా ఎస్పీ అనంత శర్మకు వచ్చిన పక్కా సమాచారం మేరకు గురువారం అర్థరాత్రి దాడులు చేసి, నలుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను పట్టుకోవడంతో పాటు సరఫరా చేస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఎస్పీ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల అరెస్టును చూపి వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రంలోని బీదర్‌కు చెందిన ఓ ముఠా రెండు, మూడు జిల్లాలకు గుట్కా సరఫరా చేస్తోంది. మంచిర్యాల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాలకు ఈ ముఠా చాలా కాలంగా బీదర్ నుంచి మంచిర్యాల జిల్లా జన్నారంకు పెద్ద ఎత్తున గుట్కాను తరలిస్తున్నారు. అక్కడి నుంచి నిత్యం జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వారానికి రూ.50 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లను తరలిస్తున్నారు. దీనిపై ఎస్పీకి సమాచారం రావడంతో నిఘా పెట్టారు. గురువారం జగిత్యాల జిల్లాలోని బీర్‌పూర్ మండలం చిన్న కొల్వాయికి రెండు వాహనాల్లో గుట్కా వస్తుందనే సమాచారంతో ఎస్పీ పోలీసులను అప్రమత్తం చేశారు.


నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ అనంతశర్మ

పోలీసులు చిన్న కొల్వాయికి చేరుకుని గుట్కా తరలిస్తున్న ఓ వాహనాన్ని పట్టుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బానయ్యను అదుపులోకి తీసుకున్నారు. పెగడపల్లిలో ఎస్సై తనిఖీలు చేయగా, పెగడపల్లిలోని వెలకంటి శ్రీధర్ ఇంట్లో గుట్కా దించినట్లు సమాచారం రావడంతో అక్కడ తనిఖీ చేసి పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆయనతో పాటు గుట్కా వివిధ గ్రామాలకు సరఫరా చేస్తున్న గాజుల ఆంజనేయులును అదుపులోకి తీసుకున్నారు. గ్రామ శివారులో ఉన్న షిఫ్ట్ డిజైర్ వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు బోర్లకుంట రాజ వెంకటయ్యను అదుపులోకి తీసుకున్నారు. జన్నారం నుంచి జగిత్యాల జిల్లాకు చేరవేస్తున్న జన్నారం మండలం పొన్కల్ గ్రా మానికి చెందిన బోరుకాని బానయ్య(32), మునిమడుగుకు చెందిన బోర్లకుంట రాజవెంకటయ్య(33)లను అరెస్టు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరి వద్ద నుంచి రూ.3 లక్షల 49 వేల 900 నగదును, రూ.2 లక్షలు విలువ చేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నామని, ఏపీ 09 సీజీ 7853 నెంబర్ గల షిఫ్ట్ కారు, ఏపీ 15 బీబీ 5875 నెంబర్ గల ఓమిని వ్యాన్‌ను సీజ్ చేశామన్నారు. అలాగే గ్రామాలకు గుట్కా ప్యాకెట్లను చేరవేస్తున్న పెగడపల్లి మండలం మద్దులపల్లెకు చెందిన వెలకంటి శ్రీధర్ (36), అయిత్‌పల్లి గ్రామానికి చెందిన గాజుల ఆంజనేయులు(45)లను అరెస్టు చేశారు.

ఈ సమావేశంలో టౌన్ సీఐ ప్రకాశ్, సారంగాపూర్ ఎస్సై రణధీర్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.


సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభ ప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.


మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పింఛన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ

● పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

కరీంనగర్ అర్బన్: ఉత్తర తెలంగాణకు జీవనాడిగా వరదకాలువ నిలుస్తుందని పౌరసరఫరాలు, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జడ్పీచైర్ పర్సన్ తుల ఉమ, మేయర్ రవీందర్‌సింగ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. వరదకాలువ ద్వారా ఖమ్మం, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో భూములు సస్యశ్యామలమవుతాయన్నారు. మహారాష్ట్రలో ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాలతో ఎస్సారెస్పీకి చుక్కనీరు రావడంలేదని తెలిపారు. ఆగస్టులో కూడా నీరు వచ్చే పరిస్థితి కనపడడంలేదన్నారు. ఇంతటి భయానక కరువులో కూడా ప్రాణహిత నది ద్వారా 225 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, మేడిగడ్డ వద్ద రోజుకు 4 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుల రీడిజైన్‌తో నీటి లభ్యత ఉన్న మేడిగడ్డ-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పారు. 2018 జూలై వరకు ఈ ప్రాజెక్టులు పూర్తి చేసి గోదావరి నీటిని వరదకాలువ ద్వారా మల్లన్నసాగర్‌కు ఎత్తిపోతల పథకం ద్వారా తరలిస్తామన్నారు. దీనికోసం రోజుకు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు.

● రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీకి జలకళ..

వరదకాలువ ద్వారా మూడు చోట్ల రిజర్వాయర్లు నిర్మించి రివర్స్ పంపింగ్‌తో ఎస్సారెస్పీని నింపడానికి సీఎం కేసీఆర్ డిజైన్ చేశారని తెలిపారు. ఇప్పటికే అనుమతులు ఇచ్చారని ఈ నెల 10న పోచంపాడులో రైతులతో భారీ సభను ఏర్పాటు చేశామన్నారు. ఈ సభకు ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులు భారీ సంఖ్యలో తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం హాజరయ్యే ఈ సభ విజయవంతం చేయడానికి జిల్లాల వారిగా కమిటీలు వేసి ఇన్‌చార్జ్‌లను నియమించామన్నారు. ప్రస్తుతం మిడ్‌మానేర్ ప్రాజెక్టులో 10 టీఎంసీల నీరు నిల్వ సామర్థ్యాన్ని తీసుకువచ్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీ, ఎస్సీ ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించడానికి 504 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఒక్కో విద్యార్థిపై 1.05 లక్షలు ఖర్చు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మానేరు నదిపై రాకపోకలకు ప్రజల ఇబ్బందులను తొలగించటానికి కొయ్యూర్. సనుగులలో రెండు వంతెనలు నిర్మించామన్నారు. మూడేళ్లలో వోదురువల్లి, మంథని నియోజకవర్గంలో మరో రోండు బ్రిడ్జిలను 150 కోట్లతో నిర్మించామని తెలిపారు. 100 కోట్లతో షాభాష్‌పల్లి వద్ద 4 లైన్ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ఆర్టీసీ బస్టాండ్‌లను 15 కోట్లతో అభివృద్ధిపరుస్తున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్

● కనుమరుగవుతుందనే దీక్షలు..

రాజకీయంగా కాగ్రెస్ కనుమరుగవుతుందనే భయంతోనే మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధమయ్యారని ఈటల విమర్శించారు. తెలంగాణ సాధించిన తర్వాత కేసీఆర్ ప్రతి పాత జిల్లాకేంద్రంలో ఒక వైద్య కళాశాల, ఆసుపత్రి ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. మొదటి దశలో మహబూబ్‌నగర్, రెండో దశలో మెదక్ జిల్లా సిద్దిపేటలో వైద్యకళాశాలలు మంజూరు చేశారన్నారు. 2013లో కరీంనగర్‌లో వైద్యకళాశాల కావాలని కోరగా ఎంసీఐ బృందం పరిశీలించి ఇప్పటికే రెండు ప్రైవేట్ వైద్య కళాశాలలున్నాయని, ఒక్కో కళాశాలకు వెయ్యి పడకల ఆసుపత్రి అవసరం ఉండగా రెండువేల పడకల ఆసుపత్రికి ఇక్కడ వయోబిలిటీ లేదని నివేదిక ఇచ్చారని చెప్పారు. దాంతో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి వైద్య కళాశాల ప్రతిపాదనను తిరస్కరించారని మంత్రి తెలిపారు. ఆ సమయంలోనే ధర్నా, ఆందోళన చేయాల్సిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు దీక్షలకు దిగడం సమంజసం కాదన్నారు. కరీంనగర్ పాత ఆసుపత్రి స్థలంలోనే కొత్తగా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని, ఇప్పటికే దానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు.

● ఇన్‌చార్జ్‌ల నియామకం..

ఈ నెల 10న పోచంపాడులో నిర్వహించనున్న సీఎం సభ నిర్వహణ కమిటీలకు ఇన్‌చార్జ్‌లను నియమించామని తెలిపారు. నిజామాబాద్‌కు ప్రశాంత్‌రెడ్డి, కామారెడ్డిలో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, గంప గోవర్ధన్, పెద్దపల్లి, కరీంనగర్‌కు మంత్రి ఈటెల రాజేందర్, జగిత్యాలకు ఎంపీ కవిత, వరంగల్‌కు ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు, నల్లా రాజేశ్వర్‌రెడ్డిలు వ్యవహరిస్తారని తెలిపారు. సీఎం సభ విజయవంతం కోసం ఎమ్మెల్యే, ఎంపీ, ఎమెల్సీ, జడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సమావేశంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ అక్బర్‌హుస్సేన్, ఎంపీపీ వాసాల రమేష్, కార్పొరేటర్ వై సునీల్‌రావు, బండారి వేణు, నాయకులు ఎడ్ల అశోక్, చీటి రామారవు, తిరుపతినాయక్ తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు డెడ్ లైన్...

● బాధితులను ఆదుకోకపోతే నేరెళ్లను ముట్టడిస్తాం

● ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులే..

● టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

సిరిసిల్ల, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టులోగా బాధిత కుటుంబాలను ఆదుకోకపోతే అన్ని పక్షాలతో కలిసి నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఇసుక క్వారీ కాంట్రాక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆయన బంధువులకే ఇచ్చారని ఆరోపించారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేరెళ్ల వద్ద ఇసుక లారీలు ఢీకొని మృతి చెందిన వారి కుటుంబాలను, పోలీసుల చర్యలకు దెబ్బల పాలై బెయిల్ నుంచి విడుదలై వేములవాడ ఆసుపతి్రలో చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబసభ్యులను రేవంత్‌రెడ్డితో పాటు టీడీపీ బృందం పరామర్శించింది.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నేరెళ్ల సంఘటనను పట్టించుకోలేదంటే ప్రభుత్వానికి, ఇక్కడ ఎన్నికైన శాసనసభ్యుడు కేటీఆర్‌కు మనసు లేదన్న సంగతి తెలంగాణ సమాజానికి అర్థమైందన్నారు. ఇసుక బినామీలంతా కేసీఆర్ బంధువులేనని అన్నారు. కేసీఆర్ బంధువులు రాజేందర్‌రావు, ప్రవీణ్‌రావు, రంగారావు, సంతోష్‌రావులకే కాంట్రాక్టర్‌లు ఇచ్చారని ఆరోపించారు. 'సంతోష్‌రావు కొదురుపాకకు చెందినవాడని, కేసీఆర్ నీడన ఉంటూ కొన్ని వందల కోట్లు సంపాదించుకుంటున్నాడని, సీఎం కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు క్వారీలు ఇచ్చాడని' తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఎంపీ బాల్కసుమన్ ఆధారాలు ఉంటే బయటపెట్టు అంటున్నాడని.. గోల్డ్ మినరల్ అనే కంపెనీలో సంతోష్‌రావు, ప్రవీణ్‌రావు, శ్రీనివాస్‌రావు డైరెక్టర్లుగా ఉన్నారని అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని ప్రకటించారు. రాజేందర్‌రావు, రంగారావు కంపెనీలకు కాంట్రాక్ట్ ఇచ్చారని మైనింగ్ కార్పొరేషన్ ద్వారా ఇసుక ఎత్తే కాంట్రాక్ట్ ముసుగులో వందల కోట్లు కొల్లగొట్టడానికి ముఖ్యమంత్రి కాంట్రాక్ట్‌లు ఇచ్చారని.. అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. గతంలో తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులో పెట్టి బొక్కలో వేస్తామని ముఖ్యమంత్రి పదే పదే అన్నారని, ఈ రోజు అధికారికంగా ఆరోపణలు చేస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి బొక్కలో వేయమని సవాల్ చేశారు. కేసీఆర్‌కు 48 గంటల సమయం ఇస్తున్నానని తన ఆరోపణలు తప్పు అయితే కేసు పెట్టి జైలులో పెట్టాలని అన్నారు. లేదంటే ఇసుక దోపిడీలో కేసీఆర్ బంధువులు, సడ్డకులు, కావాల్సిన వారు కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నట్లేనని భావించాల్సి వస్తుందన్నారు.

ప్రభుత్వం.. లారీలను కాలిస్తే ఊరుకుంటామా అని అంటోందని.. ఆ మాటలు అన్న వారిని చెప్పు తీసుకొని కొట్టాలని అన్నారు. చెప్పుకు నూనే రాసి వీపు వాసే విధంగా వాయించాలని ప్రజలకు సూచించారు.. 'ఓరి సన్నాసి.. ప్రాణం లేని లారీని తగలబెడితే ఊరుకోక 8 మంది బిడ్డలను సంసారానికి పనికి రాకుండా కొడతారా' అని మండిపడ్డారు. మనుషులను చంపిన లారీ యజమానులను, కాంట్రాక్టర్‌లపై కేసులు పెట్టి బట్టలు ఊడతీసి కొట్టాల్సింది పోయి అమాయకులను కిడ్నీలు పాడయ్యేలా కొట్టడం నీకు ధర్మమా అని ప్రశ్నించారు. ప్రాణంలేని ఇసుక లారీలకు ఉన్న విలువ ఆడబిడ్డల భర్తలకు లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఉద్యమ సమయంలో.. 'ఆనాడు ఆనా కొడుకు లేడు.. ఈనాడు ఉద్యమంలో ఈనా కొడుకులు లేరని' అంటున్నాడని.. కానీ ఓట్లు వేసిన ప్రజలు సచ్చిపోతే నీ కొడుకు ఎందుకు పలకరించడానికి రాలేదని ప్రశ్నించారు. ఆనా కొడుకు ఇక్కడికి రావాల్సిన బాధ్యత లేదా అని ధ్వజమెత్తారు. ఎక్కడి నుంచో వస్తే గుండెల్లో పెట్టుకొని మూడుసార్లు గెలిపించారని మంత్రిగా నీ కొడుకు కులుకుతున్నాడంటే ఈ పేదలు వేసిన ఓట్లేనని అన్నారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో హీరోయిన్‌కు జ్వరం వచ్చిన ఉరికి ఉరికి పరామర్శిస్తావ్ కదా పేదోళ్ల భర్తలు చనిపోతే కేటీఆర్ పలకరించే పాపానా పోలేదని విమర్శించారు. దళితులను కొట్టిన ఎస్పీ, అధికారులను సస్పెండ్ చేయాలని అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి

ఇసుక వల్ల వెయ్యి కోట్ల ఆదాయం వస్తుందంటున్న కేసీఆర్ చనిపోయిన కుటుంబాలకు రూ. 10 లక్షలు, దెబ్బలు తిన్న వారికి రూ. 5 లక్షలు చెల్లించాలని, వెయ్యి కోట్ల ఆదాయంలో కోటి రూపాయలు లెక్క కాదన్నారు. ఎవరూ పట్టించుకోరని.. ఆందోళన చెందవద్దని పేద బిడ్డలకు అండగా ఉంటామని తెలిపారు. ఆగస్టు 15లోగా పేదలను కేటీఆర్ పరామర్శించి అక్రమ కేసులు ఎత్తివే యకుంటే ఆ తర్వాత అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నేరెళ్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కేసీఆర్‌కు పరామర్శించే సమయం లేకపోతే 108 వాహనంలో బాధితులను పిలిపించు కొని ప్రగతి పైరవీ భవన్‌లో న్యాయం చేయాలని అన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎల్ రమణ, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, టీడీపీ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శోభారాణి, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు అన్నమనేని నర్సింగారావు, తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి జనం సిద్ధం కావాలి

● పాలకులకు బాధిత కుటుంబాల ఉసురు తగులుతుంది

● ఎస్పీని సస్పెండ్ చేయాలి

● టీడీపీ నేత మోత్కుపల్లి నర్సింహులు

వేములవాడ : రాక్షస రాజ్యంలో హింసకు వ్యతిరేకంగా పోరాటానికి జనం సిద్ధం కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. నేరెళ్ల బాధితులను రేవంత్‌రెడ్డి తదితరులతో కలిసి శుక్రవారం వేములవాడలో పరామర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంటతడి పెట్టారు. నేరెళ్ల ఘటనపై సీఎం కేసీఆర్ ఐదు నిమిషాలు మనిషిగా ఆలోచించాలన్నారు. ఇసుక మాఫియా చేతుల్లో తెలంగాణ కోసం పోరాడిన దళిత, బలహీన వర్గాల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు ముఖ్యమా పేద ప్రజల ప్రాణాలు ముఖ్యమా అన్నది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని, ఈ రాక్షస హింసకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇసుక లారీల కింద పడి ఇప్పటికి 22 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రాణాలు పోయాయన్న బాధలో ఉన్న వారిని పోలీసులు ఇంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన సంఘటనను తన 30 ఏళ్ల ప్రజాజీవితంలో ఎన్నడూ చూడలేదని, రాక్షసుడైన ఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాల ఉసురు కేసీఆర్ కుటుంబానికి తప్పకుండా తగులుతుందన్నారు. అధికార మదంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని, నిజాం కాలంలోనూ ఇంతటి దుస్థితి లేదన్నారు. ఆగస్టు 15లోగా బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని, సీఎం స్వయంగా బాధితులను పరామర్శించాలన్నారు. లేకుంటే అన్ని పార్టీలతో కలిసి సిరిసిల్ల గడ్డపై ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, విజరమణారావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మోత్కుపల్లి నర్సింహులు

'జాతీయ సంఘాలను విమర్శించే నైతిక హక్కు లేదు'

గోదావరిఖని: సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు సాధించలేని టీబీజీకేఎస్ నాయకులకు జాతీయ కార్మిక సంఘాలను విమర్శించే నైతిక హక్కు లేదని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ, కార్యదర్శి మేరుగు రాజయ్య, బ్రాంచ్ కార్యదర్శి మడ్డి ఎల్లయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికైనా టీబీజీకేఎస్ నాయకులు అనవసరపు విమర్శలు మానుకోవాలని లేని పక్షంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

'రిటైర్డ్ కార్మికులకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్య

కాల్వశ్రీరాంపూర్: రిటైర్డ్ సింగరేణి కార్మికులకు ప్రభుత్వం రూ.10 వేలకు తగ్గకుండా పెన్షన్ ఇవ్వాలని రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నిర్వట్ల నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రిటైర్డ్ సింగరేణి ఉద్యోగుల డివిజన్ స్థాయి సమవేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా అధ్యక్షుడు నిర్వట్ల నర్సయ్య మాట్లాడుతూ 9వ వేజ్ బోర్డు ప్రకారం రిటైర్డ్ ఉద్యోగుల భార్యభర్తలు ఆసుపత్రుల్లో చికిత్సల కోసం ఒక్కొక్కరికి 20 వేల చొప్పున ఇద్దరికి 40 వేలు కట్టాలని సింగరేణి యాజమాన్యం జరిగిందన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు నామమాత్రంగానే పెన్షన్లు వస్తున్నాయని ప్రభుత్వం భార్యభర్తలకు ఉచితంగా 25 లక్షల వరకు వైద్య సేవలు అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 1983లో ఎన్‌టీఆర్ పాలనలో 1.26 లక్షల మంది ఉద్యోగులు సింగరేణిలో ఉంటే కేసీఆర్ పాలన వచ్చే సరికి కేవలం 50 వేల మంది మాత్రమే ఉన్నారన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా డీఆర్ చెల్లించాలన్నారు. 20 సంవత్సరాల సర్వీస్ ఉన్న వారికి రెండు సంవత్సరాల వెయిటేజ్ ఇవ్వాలన్నారు. ఎగ్జిక్యూటివ్ పెన్షనర్లు, ఉద్యోగుల పెన్షనర్ల మధ్య వైద్య వసతులతో వివక్ష ఉండకుండా మెడికేర్ స్కీంలో అందరికీ ఒకే అవకాశం ఉండాలన్నారు. సర్వీస్‌తో నిమిత్తం లేకుండా అంగవైకల్యం పొందిన వారికి పెన్షన్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రావుల ఓదెలు, బైరి శంకర్; మాస రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిలువేరు రాజయ్య పాల్గొన్నారు.

50,79,214 మొక్కలు నాటిన సింగరేణి

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: సింగరేణిలో జూలై 12 నుంచి ఈ నెల 4 వరకు ఆరు జిల్లాల్లోని 11 ఏరియాల్లో 50,79,214 మొక్కలను నాటినట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ నెల ఆఖరులోగా కోటి మొక్కలు నాటుతామని సీఎండీ ఎన్ శ్రీధర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లిలో 1,98,250, భద్రాద్రి కొత్తగూడెంలో 2,97,454, కార్పోరేట్‌లో 1,53,327, ఇల్లందులో 2,70,250, మణుగూరులో 2,59,000, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం-1లో 2,11,000, రామగుండం-2లో 2,49,000, రామగుండం-3లో 1,85,000, జయశంకర్ భూపాలపల్లిలో 4,87,000, మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో 2,45,833, మందమర్రిలో 2,19,000, కుమరంభీం జిల్లాలోని బెల్లంపల్లి, గోలేటిలలో 3,69,500ల మొక్కలు నాటామన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5,5బీ గనిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం గని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య మాట్లాడుతూ ఉత్పత్తి కోసం కృషి చేసిన కార్మికుల సమస్యలు తీర్చడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన విషయాలపై అధికారులు సరిగా దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. ఆర్కే-5బీ గనిలోని 3ఎన్-6 ప్యానెల్ 47డిస్ట్రిక్ట్ 3సీమ్, బీఎన్-6ప్యానల్ 47డిస్ట్రిక్ట్ 4సీమ్‌లో సరిపడా గాలి లేని కారణంగా కార్మికులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. పని స్థలాలకు వెళ్లాలంటే సరైన దారి, తంతెలు లేవన్నారు. హాలర్ల వద్ద గాలి లేక హాలర్ ఆపరేటర్లు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎస్‌డీఎల్ యంత్రాల స్పేర్‌స్పార్ట్స్ లేక ఉత్పత్తికి ఆటంకం కలుగుతుందని, నాణ్యమైన పని ముట్లు అందించి ఆపరేటర్ల ఇబ్బందులు తొలగించాలన్నారు. కోల్‌కట్టర్, ఇతర పేస్‌వర్కర్ కార్మికులకు ఇన్సెంటివ్ రావడం లేదన్నారు. క్యాంటిన్‌లో మెనూ ప్రకారం నాణ్యమైన తినుబండారాలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సర్ఫేస్ లైటింగ్ లేక కార్మికులు రాత్రివేళ భయాందోళనకు గురవుతున్నారని, మెయిన్ రోడ్ నుంచి మైన్ వరకు, మ్యాగ్జిన్ వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బియ్యాని శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మేకల దాసు, అడ్లూరి చంద్రయ్య, లింగయ్య, నర్సయ్య, రాజబాబు, రాజేశం, సాయిలు పాల్గొన్నారు.

660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి చర్యలు

● సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: 2017-18 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యం సాధించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశించారు. 11 ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో సింగరేణి భవన్‌లో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఏ నాగయ్య తెలిపారు. ఏరియాల వారీగా ఒక్కో జీఎంతో సీఎండీ సమీక్ష నిర్వహించి లక్ష్యాల సాధనకు గల అవరోధాలు, పరిష్కార మార్గాలు అప్పటికప్పుడే డైరెక్టర్‌లతో చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ ఏడాది ఇతర రాష్ట్రాల విద్యుత్ కర్మాగారాల నుంచి కూడా సింగరేణి బొగ్గుకు మంచి డిమాండ్ వచ్చిందన్నారు. వినియోగదారుల ఒప్పందాల ప్రకారం బొగ్గు అందించడానికి కృషి చేయాలని జీఎంలతో సీఎండీ పేర్కొన్నారు.



జీఎంలు, డైరెక్టర్లతో సమావేశమైన సీఎండీ శ్రీధర్

హరితహారంలో కోటి మొక్కలు నాటాలి.....

హరితహారంలో మూడో విడతలో కోటి మొక్కలను నాటే లక్ష్యాన్ని అన్ని ఏరియాల జీఎంలు సాధించాలని సీఎండీ శ్రీధర్ ఆదేశించారు. కోటి మొక్కల లక్ష్యాన్ని చేరడానికి ఉద్యోగులు, కార్మికుల సహకారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్స్ పవిత్రన్‌కుమార్, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ బీ భాస్కర్‌రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎస్ చంద్రశేఖర్, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎస్ శంకర్, కోల్ మూమెంట్ ఈడీ ఎన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు శ్రీరాంపూర్‌లో ఎస్‌సీఎంఈయూ ప్రథమ మహాసభలు

● వారసత్వం అమలు, కార్మికుల హక్కుల సాధనకు కార్యాచరణ ● హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు రమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు రమేశ్

శ్రీరాంపూర్: సింగరేణి కాలరీస్ కోల్‌మైన్స్ మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రథమ మహాసభలు ఆదివారం శ్రీరాంపూర్‌లోని సేవా భవన్ వద్ద నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎంఎస్ ఉపాధ్యక్షుడు పేరం రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ప్రథమ మహాసభల్లో కార్మికులకు వారసత్వ ఉద్యోగాల అమలుపై దీక్షలు, మలిదశ పోరాటాలు, 30శాతం లాభాల వాటా పంపిణీ, బదిలీ వర్కర్లను పర్మినెంట్ చేయడం, యాక్టింగ్ కార్మికులకు ప్రమోషన్లు, క్యాడర్ స్కీం అమలు చేయడంపై కార్యచరణ రూపొందించేందుకు తీర్మాణాలు చేస్తామన్నారు. శ్రీరాంపూర్‌లో టీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఇచ్చిన హామీలైన మెడికల్ కళాశాల, మైనింగ్ కళాశాల వాగ్దానాలు తీర్చలేదన్నారు. సంస్థలో పనిచేస్తున్న అంతర్గత కార్మికులు సాంకేతిక విద్యలో కరస్పాండెంట్స్ కోర్సు చేయాలని ప్రోత్సహించిన యాజమాన్యం ప్రస్తుతం వారికి ఎన్‌ఓసీ ఇవ్వకుండా వేధిస్తుందన్నారు. సేప్ నిధులను సింగరేణి ప్రభావిత గ్రామాల్లో కాకుండా ఇతర జిల్లాల్లో మిషన్ భగీరథకు కేటాయిస్తూ బొగ్గు గనుల ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాట కార్యక్రమాలు నిర్ణయిస్తామన్నారు. ఈ ప్రథమ మహాసభలకు యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఢిల్లీలోని ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలచారి, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రావు, నర్సయ్య, రెబ్బ రామారావు, సింగరేణి విభాగం ప్రధాన కార్యదర్శి రియాజ్‌అహ్మద్ తదితరులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రథమ మహాసభల్లో రీజియన్, డివిజన్ స్థాయి కమిటిలను ఎన్నుకుంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హెచ్‌ఎంఎస్ కార్యదర్శులు తిరుపతిగౌడ్, రాజేంద్రప్రసాద్, కరీముల్లా, వినయ్, వెంకన్న, డివిజన్ నాయకులు సతీష్, కాల్వ శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, అశోక్‌కుమార్, మేకల స్వామి, మల్లన్న, భీమయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక సమస్యల పరిష్కారానికి పోరాటం'

మందమర్రి: కార్మిక సమస్యల సాధన కోసం సమరశీల పోరాటాలు తప్పవని హెచ్‌ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అయినప్పటికి గుర్తింపు సంఘం వాటి పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బోనాల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, వెల్ది సుదర్శన్, నోముల లక్ష్మణ్, ఎం శ్రీనివాస్, టీ అంజన్న, శెగ్గం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

లాభాల్లో 30శాతం వాటా ఇవ్వాలి

గోదావరిఖని: సింగరేణి యాజమాన్యం 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి 30 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై.గట్టయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి సాధించి ఆరు నెలలు గడిచినప్పటికీ లాభాలను ప్రకటించక పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. లాభాల వాటా కోసం కార్మికులు ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా సీఎండీ స్పందించి లాభాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు.

'కార్మికుల హక్కుల సాధనలో టీబీజీకేఎస్ విఫలం'

యైటింక్లయిన్‌కాలనీ: కార్మికుల హక్కుల సాధనలో టీబీజీకేఎస్ విఫలమైందని ఏఐటీయూసీ నాయకులు ప్రకాష్, అన్నారావు, రాజారత్నం, శ్యాంసన్, సత్యనారాయణలు ఒక ప్రకటనలో విమర్శించారు. వేజ్‌బోర్డు విషయంలో జాతీయ సంఘాలను విమర్శించే హక్కు టీబీజీకేఎస్‌కు లేదన్నారు. కార్మికులు పొందుతున్న హక్కులు, వేతనాలు జాతీయ సంఘాలు సాధించిన విషయాన్ని టీబీజీకేఎస్ నాయకుడు రాజిరెడ్డి గమనించాలన్నారు. జాతీయ సంఘాల ఒప్పందం ప్రకారం జనవరి నుంచి ఎస్‌ఎల్‌పీ ప్రమోషన్లు అమలు చేయాల్సి ఉండగా ఎందుకు అమలు చేయించడంలేదని ప్రశ్నించారు. లాభాల వాటాపై ప్రకటన చేయించలేని టీబీజీకేఎస్ జాతీయ సంఘాలను తప్పుపట్టడం సరికాదన్నారు.


పీఆర్సీపై జస్టిస్ సతీష్‌చంద్ర కమిటీ సిఫారసుల సమర్పణ

● బొగ్గు సంస్థల్లో అధికారులకు ఇవే సిఫార్సుల వర్తింపు ● జనవరి 2017 నుంచి మూడో పీఆర్సీ అమలు

(ఆంధ్రజ్యోతి-మంచిర్యాల)

ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న అధికారుల పీఆర్సీపై జస్టిస్ సతీష్ చంద్ర నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ సిఫారసులను ప్రభుత్వానికి సమర్పించింది. ఇదే సిఫారసులు దేశంలోని బొగ్గు సంస్థలకు కూడా వర్తిస్తాయి. దీని ప్రకారం వేతన పెంపు ఉంటే జనవరి 1, 2017 నుంచి అమలు చేస్తారు. పది సంవత్సరాల పాటు దీని కాల పరిమితి ఉంటుంది. ప్రస్తుతం ఈ1 అధికారికి రూ.16,400 నుంచి రూ.40,500 కనీస వేతనం ఉండగా రెకమండేషన్ ప్రకారం 40 వేల నుంచి 1,40,000లు కనీస వేతనం ఉంటుంది. ఈ2 అధికారికి 20,600 నుంచి 46,500 ప్రస్తుతం ఉండగా 50 వేల నుంచి 1,60,000లు ఉంటుంది. ఈ3కి 24,900 నుంచి 50,500 ఉండగా 60 వేల నుంచి 1,80,000లు ఉంటుంది. ఈ4కు 29,100 నుంచి 54500 ఉండగా 70 వేల నుంచి 2 లక్షలు ఉంటుంది. అదేవిధంగా ఈ 5కు 32900 నుంచి 58000 ఉండగా 80 వేల నుంచి 2 లక్షల 20 వేలు ఉంటుంది. ఈ 6కు 36600 నుంచి 62 వేలు ఉండగా కొత్తవి 90 వేల నుంచి 2,40,000. ఈ 7కు 43200 నుంచి 66 వేలు ఉండగా లక్ష నుంచి 2,60,000 కానుంది. ఈ 8కి 51,300 నుంచి 73 వేలు ఉండగా 1,20,000ల నుంచి 2,80,000లకు, ఈ-9లో 62 వేల నుంచి 80 వేలకు ఉండగా 1,50,000ల నుంచి 3 లక్షలకు ప్రతిపాదించారు. డైరెక్టర్ జీతాలు ప్రస్తుతం 43,200 నుంచి 66 వేలు ఉండగా నూతనంగా లక్ష నుంచి 2,60,000లకు ప్రతిపాదించారు. ఇలా సీఎండీ జీతాలు ప్రస్తుతం 80 వేల నుంచి 1,25,000లు ఉండగా 2 లక్షల నుంచి 3,70,000లకు ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాయింట్ సెక్రెటరీ రాజేష్‌కుమార్ చౌదరి సంతకం చేశారు. అయితే పెర్క్స్, ప్రాఫిట్ బిఫోర్ ట్యాక్స్‌కు సంబంధించిన పరిమితులు, ఇతర అలవెన్సుల వివరాలు కూడా ఇందులో ఉన్నాయి. వీటన్నింటిపై ఆమోద ముద్ర పడితే జీతాలు మాత్రం అధికారులకు భారీగానే పెరిగే అవకాశం ఉంది.

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు.. కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగుబంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిని వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను

తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను

